www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న ప్రజా వినికిడి తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -245 సోమవారం 8 డిసెంబర్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# రాష్ట్రాన్ని గ్రోత్ ఇంజిన్‌గా మారుస్తాం



- స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమానత్వమే మూల సిద్ధాంతం
- ఇప్పటివరకు ఒక లెక్క..తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ తర్వాత మరోలెక్క
- ప్రజాపాలనకు రెండేండ్లు ప్రజలకు శుభాకాంక్షలు
- ఆశీర్వదించిన ప్రజలకు ధన్యవాదాలు

: సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్,,ప్రజావినికిడి,**
తెలంగాణను భారతదేశానికే గ్రోత్ ఇంజిన్‌గా మారుస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమానత్వమే మూల సిద్ధాంతాలుగా ముందుకెళ్తున్నట్టు స్పష్టం చేశారు. జాతి కోసం, జనహితం కోసం గొప్ప కలలు కనాలంటే ధైర్యముండాలనీ, గొప్ప కార్యాలు చేయాలంటే మహా సంకల్పం కావాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. సరిగ్గా రెండేండ్ల క్రితం తనకు ఆ ధైర్యం ఇచ్చి, తమ ఓటుతో మిగతా 2లో...

## త్వరలోనే విశాఖలో
# ఆధునిక సైక్లింగ్ ట్రాక్ లు

- విశాఖలో ఫుట్‌పాత్‌లు, పచ్చదనంపై ఓ సంస్థ ప్రశంసలు
- బెంగళూరుతో పోలుస్తూ వైజాగ్‌ను కొనియాడిన సంస్థ
- నగరంలో సైక్లింగ్ లేన్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి
- ట్వీట్‌కు సానుకూలంగా స్పందించిన సీఎం చంద్రబాబు

**అమరావతిడిసెంబర్ 7,ప్రజావినికిడి,**
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు విశాఖపట్నం నగర అభివృద్ధిపై కీలక ప్రకటన చేశారు. నగరంలో త్వరలోనే ఆధునిక సైక్లింగ్ ట్రాక్‌లను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. 'సివిక్ అప్పోజిషన్ ఆఫ్ ఇండియా' అనే సంస్థ ఎక్స్ వేదికగా చేసిన ఓ పోస్టుకు బదులిస్తూ సీఎం ఈ హామీ ఇచ్చారు.విశాఖ నగరంలో పాదచారులకు అనువుగా ఉన్న ఫుట్‌పాత్‌లు, ఆహ్లాదాన్ని పంచే పచ్చదనాన్ని ఆ సంస్థ ప్రశంసించింది. ఈ విషయంలో బెంగళూరు మిగతా 2లో...





## శాసనసభలో
# తీవ్రమైన లోపాలు

### స్పీకర్‌కు హరీశ్ రావు ఘాటు లేఖ...


### ఫిరాయింపు ఎమ్మెల్యేల అంశంపై ఫైర్

**డిసెంబర్ 7,ప్రజావినికిడి,**
తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి టి. హరీశ్ రావు ఘాటు లేఖ రాశారు. గడిచిన రెండేళ్లుగా శాసనసభలో తీవ్రమైన లోపాలు జరుగుతున్నాయని,మిగతా 2లో...

# మెస్సీతో రేవంత్ రెడ్డి టీం ఫుట్‌బాల్ మ్యాచ్...

డిసెంబర్ 13న లియోనెల్ మెస్సీ మ్యాచ్ ఏర్పాట్లపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు సమీక్ష





# రూ.610 కోట్ల రిఫండ్ లు

- ఇండిగో సంక్షోభంపై రంగంలోకి దిగిన కేంద్ర ప్రభుత్వం
- ప్రయాణికులకు రూ. 610 కోట్లు వాపస్ చేసిన ఇండిగో
- విమాన టికెట్ల ధరలపై పరిమితులు విధిస్తూ ఉత్తర్వులు
- రీషెడ్యూలింగ్ విమానాలకు అదనపు ఛార్జీలు రద్దు
- క్రమంగా సాధారణ స్థితికి చేరుకుంటున్న విమాన సేవలు

# మార్కెట్ యార్డులు బలోపేతం

ఏఎంసీ చైర్మన్ల నిర్ణయం

సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా హరిబాబు ఎన్నిక




**అమరావతి/డిసెంబర్ 7,ప్రజావినికిడి,**
రాష్ట్రంలో వ్యవసాయ మార్కె ట్ యార్డుల వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి సంయుక్త కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఏఎంసీ చైర్మన్లు ఏకగ్రీవంగా నిర్ణయించారు. మిగతా 2లో...

# నాగరికతకు ఆత్మ భగవద్గీత

## ఉడుపి క్షేత్రాన్ని సందర్శించిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

- భారతదేశ ఆధ్యాత్మిక శక్తి కేంద్రం ఉడుపి అని అభివర్ణించిన వైనం
- బృహత్ గీతోత్సవంలో భగవద్గీత సందేశాన్ని స్మరించుకున్న పవన్
- శ్రీ సుగుణేంద్ర తీర్థ స్వామీజీ ఆధ్వర్యంలోని కార్యక్రమాలపై ప్రశంసలు

**ఉడుఎడిసెంబర్ 7,ప్రజావినికిడి,**
ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కర్ణాటకలోని ప్రముఖ పుణ్యక్షేత్రం ఉడుపిని సందర్శించారు. ఈ పవిత్ర భూమి భారతదేశపు ఆధ్యాత్మిక శక్తి కేంద్రమని ఆయన అభివర్ణించారు. శ్రీకృష్ణుడు నిత్యం కొలువై ఉండే ఈ నేలపై అడుగుపెట్టడం తన అదృష్టమని పేర్కొన్నారుమిగతా 2లో...







## ప్రవాసాంధ్రులు ఏపీ అభివృద్ధికి
# కొండంత బలం

### డాలస్ ప్రవాసాంధ్రుల భేటీలో లోకేశ్

- ఆంధ్రులు గర్వపడేలా అభివృద్ధి
- ఒకే రాష్ట్రం.. ఒకే రాజధాని.. అభివృద్ధి వికేంద్రీకరణ.. ఇదే మా నినాదం
- మీరు ఎన్‌ఆర్‌ఐలు కాదు.. ఎంఆర్‌ఐలు
- అమెరికాకు వచ్చి దశాబ్దాలు గడిచినా మీ మనసు ఎప్పుడూ ఏపీవైపే

అమరావతి, **డిసెంబర్ 7,ప్రజావినికిడి,**
ఏ రాష్ట్రమైనా అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వ కొనసాగింపు చాలా అవసరమని మంత్రి లోకేశ్ అన్నారు. 'గుజరాత్, ఒడిసాలో ఒకే ప్రభుత్వం ఉండడం వల్ల అభివృద్ధి జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో ఐదు కాదు.. పది కాదు.. పదిహేనేళ్లు టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి అధికారంలో ఉండడం ఖాయం. ఆంధ్రులు గర్వపడే విధంగా అభివృద్ధిలో ముందుకెళ్తాం. విడాకులు ఉండవు.. మిస్‌ఫైర్‌లు ఉండవు.. క్రాస్ ఫైర్‌లు ఉండవు' అని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు.మిగతా 2లో...



ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక






# నాగరికతకు ఆత్మ భగవద్గీత

(మొదటి పేజీ తరువాయి)

. బృహత్ గీతోత్సవం శుభ సందర్భంగా స్వామివారి ఆశీస్సులు కోరుకోవడానికి ఇక్కడికి వచ్చానని తెలిపారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ సోషల్ మీడియాలో స్పందిస్తూ.. "శ్రీకృష్ణుడు కొలువైన, ముఖ్యప్రాణ హనుమంతుడు శాశ్వత సంరక్షకుడిగా నిలిచిన, జగద్గురు మధ్వాచార్యులు తన జ్ఞానంతో ఎందరినో చైతన్యపరిచిన పవిత్ర భూమి ఉడిపి. మన నాగరికతకు ఆత్మలాంటి భగవద్గీత సందేశాన్ని జరుపుకునేందుకు భక్తులతో కలవడం ఆనందంగా ఉంది" అని తెలిపారు.
శ్రీ సుగుణేంద్ర తీర్థ స్వామీజీ దార్శనిక మార్గదర్శకత్వంలో ఈ పవిత్ర భూమి చారిత్రక ఆధ్యాత్మిక ఉద్యమాలకు సాక్షిగా నిలుస్తోందని పవన్ ప్రశంసించారు. కోటి భగవద్గీత చేతిరాత ప్రాజెక్టు నుంచి లక్ష కంఠ పారాయణం వరకు చేపట్టిన కార్యక్రమాలు ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మందికి స్ఫూర్తినిస్తున్నాయని కొనియాడారు. భగవద్గీత సందేశం మన చర్యలకు మార్గనిర్దేశం చేసి, సమాజాన్ని బలోపేతం చేసి, జాతీయ స్ఫూర్తిని ఉన్నత స్థాయికి తీసుకువెళ్లాలని ఆకాంక్షించారు. అనంతరం జై శ్రీ కృష్ణ, జై హనుమాన్, జై హింద్ అంటూ తన సందేశాన్ని ముగించారు.

## త్వరలోనే విశాఖలో ఆధునిక సైక్లింగ్ ట్రాక్ లు

(మొదటి పేజీ తరువాయి)

కంటే విశాఖ ఎంతో మెరుగ్గా ఉందని పేర్కొంది. సరైన వసతులు కల్పిస్తే దేశంలో తదుపరి ఐటీ హబ్‌గా ఎదిగే సత్తా విశాఖకు ఉందని అభిప్రాయపడింది. ఇదే స్ఫూర్తితో నగరంలో సైక్లింగ్ లేన్లను కూడా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌లను ట్యాగ్ చేస్తూ కోరింది. ఈ ట్వీట్‌పై సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. "విశాఖలో నడకకు అనువైన ఫుట్‌పాత్‌లు, పెరిగిన పచ్చదనం నగరవాసులకు, పర్యాటకులకు మంచి అనుభూతిని పంచుతున్నందుకు సంతోషంగా ఉంది. నగరాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దేందుకు, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు కట్టుబడి ఉన్నాం. ఈ దిశగా త్వరలోనే సైక్లింగ్ ట్రాక్‌లను కూడా ప్రారంభిస్తాం" అని ఆయన తన సమాధానంలో పేర్కొన్నారు.

## శాసనసభలో తీవ్రమైన లోపాలు

(మొదటి పేజీ తరువాయి)

ఇది శాసనసభ రాజ్యాంగబద్ధమైన విశ్వసనీయతను దెబ్బతీస్తోందని ఆయన ఆరోపించారు. స్పీకర్‌గా ప్రసాద్ కుమార్ రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ లేఖను విడుదల చేయడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ముఖ్యంగా బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయడంలో జరుగుతున్న తీవ్ర జాప్యంపై హరీశ్ రావు తన లేఖలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దాదాపు 10 మంది ఎమ్మెల్యేలపై తాము పిటిషన్లు దాఖలు చేసినా, వాటిపై నిర్ణయం తీసుకోకపోవడం రాజ్యాంగంలోని ఆర్టికల్ 191(2)ను ఉల్లంఘించడమేనని పేర్కొన్నారు. ఈ విషయంలో సుప్రీంకోర్టు చేసిన తీవ్ర హెచ్చరికలను కూడా ఆయన గుర్తుచేశారు. "ఆపరేషన్ సక్సెస్, పేషెంట్ డెడ్" అన్న చందంగా ఎమ్మెల్యేల పదవీకాలం ముగిశాక తీర్పు ఇస్తే ప్రయోజనం ఉండదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించిన విషయాన్ని ప్రస్తావించారు. గడిచిన రెండేళ్లుగా సభా కమిటీలను ఏర్పాటు చేయకపోవడం, డిప్యూటీ స్పీకర్ నియామకం చేపట్టకపోవడం వల్ల ప్రివిలేజ్ కమిటీ వంటివి పనిచేయడం లేదని హరీశ్ రావు విమర్శించారు. అసెంబ్లీ పనిదినాలు గణనీయంగా తగ్గిపోయాయని, ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులకు సరైన అవకాశం ఇవ్వడం లేదని, అన్‌స్టార్డ్ ప్రశ్నలకు సకాలంలో సమాధానాలు రావడం లేదని పేర్కొన్నారు. ఈ లోపాలను సరిదిద్దేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ హరీశ్ రావు సూచనలు చేశారు. ఏడాదికి కనీసం 30 రోజులు సభను నిర్వహించాలని, సభా కమిటీలను వెంటనే ఏర్పాటు చేయాలని, డిప్యూటీ స్పీకర్ ఎన్నికను పూర్తి చేయాలని, పెండింగ్‌లో ఉన్న అనర్హత పిటిషన్లపై తక్షణమే నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ లేఖ ప్రతిని శాసనసభా వ్యవహారాల మంత్రికి కూడా పంపిన హరీశ్ రావు, సభ గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు.

## మార్కెట్ యార్డులు బలోపేతం

(మొదటి పేజీ తరువాయి)

ఆదివారం మంగళగిరిలోని ఆర్ఆర్ఆర్ కన్వెన్షన్‌లో రాష్ట్రవ్యాప్తంగా ఏఎంసీ చైర్మన్ల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. తొలుత దివంగత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ల సంఘం రాష్ట్ర కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నంద్యా ల యార్డు చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, ఉపాధ్యక్షులుగా కె.సుజాత రామచంద్రరాజు(భీమవరం), వై.రమాదేవి(కనిగిరి), కోగంటి బాబు(కంచికచర్ల), జి.మునిరాజు(కుప్పం), ఎం.మంగతల్లి(పాడేరు), ప్రధాన కార్యదర్శులుగా జి. అమరనాథ్ యాదవ్(పులివెందుల), కె. ప్రవీణ్‌కుమార్ (ఉయ్యూరు), కోశాధికారిగా జి.వెంకట రమణ(నర్సీపట్నం), పలువురు అధికార ప్రతినిధులను, జిల్లా కోఆర్డినేటర్లను ఎన్నుకున్నారు. మార్కెట్ కమిటీల అభివృద్ధిపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించారు. జగన్ పాలనలో తెచ్చిన విధానాన్ని రద్దు చేసి, గతంలో మాదిరిగా యార్డు చైర్మన్లకు చెక్‌పవర్ కల్పించాలని, యార్డులను ఏ,బీ,సీ,డీ గ్రేడ్‌లుగా వర్గీకరించినట్లే.. చైర్మన్లను కూడా గ్రేడ్‌ల వారీగా తగిన సౌకర్యాలు, ఆర్థిక భరోసా, స్వయంప్రతిపత్తి కల్పించాలని.. పలు తీర్మానాలు చేశారు. సీఎం చంద్రబాబు నిర్దేశించిన 'పంచసూత్రాల' పథకం వ్యవసాయ రంగం లో విప్లవాత్మక మార్పులకు దోహదపడుతుందని చైర్మన్లు అభిప్రాయపడ్డారు.

## పక్కాగా ఓటరు జాబితాల మ్యాపింగ్

### బీఎల్ఓలకు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వివేక్ యాదవ్ ఆదేశం

**అనంతగిరిడిసెంబర్ 7,ప్రజావినికిడి)**రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వివేక్‌యాదవ్ ఆదివారం అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలంలో పర్యటించారు. కొత్తూరు పంచాయతీ శివలింగపురం గిరిజన సంక్షేమ శాఖ బాలుర ఆశ్రమ పాఠశాలలో 280, 281 పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. అంతకుముందు బీఎల్‌వోల విధులు, పనితీరును పరిశీలించారు. క్షేత్రస్థాయిలో ఓటర్ల మ్యాపింగ్‌ను ఏ విధంగా చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. 2026 ప్రత్యేక ఓటరు ముసాయిదా సవరణలో భాగంగా పాత ఓటరు జాబితాలతో సరిపోల్చి కచ్చితమైన జాబితాలను మ్యాపింగ్ చేయాలని బీఎల్‌వోలను ఆదేశించారు. 280, 281 పోలింగ్ కేంద్రాల పరిధిలో 60 శాతం మ్యాపింగ్ పూర్తికావడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం రాజకీయ పార్టీలకు చెందిన బూత్ ఏజెంట్లు, స్థానిక ప్రజాప్రతినిధులతో మాట్లాడారు.



# ప్రవాసాంధ్రులు ఏపీ అభివృద్ధికి కొండంత బలం

(మొదటి పేజీ తరువాయి)

అమెరికాలో పర్యటిస్తున్న ఆయన ఆదివారం డాలస్‌లోని కర్టిస్ కల్ వెల్ సెంటర్‌లో నిర్వహించిన ప్రవాసాంధ్రుల సమావేశంలో పాల్గొన్నారు. ముందుగా శ్రీహరిహర పీఠం వేదపండితులు ఆయనకు వేదాశీర్వచనాలు అందించారు. అనంతరం లోకేశ్ మాట్లాడుతూ.. దేశంలో అనేక రాష్ట్రాల్లో డబుల్ ఇంజన్ ప్రభుత్వాలు ఉన్నాయని.. ఒక్క ఏపీలోనే డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కారు ఉందని తెలిపారు. 'ఈరోజు స్పీడ్‌కు ఏపీ బ్రాండ్ అంబాసిడర్‌గా మారింది. అన్ని రంగాల్లో వేగంగా ముందుకెళ్తోంది. ఒకే రాష్ట్రం.. ఒకే రాజధాని.. అభివృద్ధి వికేంద్రీకరణ.. ఇదే మా నినాదం. 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నదే లక్ష్యం. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొచ్చి, యువతకు ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో మేం తిరగని దేశాలు లేవు. 17 నెలల్లో రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకురాగలిగాం. తద్వారా 16లక్షల మందికి ఉపాధి కల్పించేలా ఒప్పందాలు కుదుర్చుకున్నాం. అవన్నీ వచ్చే 3 నెలల్లో గ్రౌండ్ చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటోంది' అని వివరించారు. ఇంకా ఏమన్నారంటే..చంద్రబాబు ఐటీని పరిచయం చేశాక హైదరాబాద్ రూపుమారిపోయింది. ఈరోజు బెంగళూరుకు పోటీ ఇస్తోంది. గతంలో ఐటీ.. ఇప్పుడు క్వాంటమ్ టెక్నాలజీ. చంద్రబాబు ముందుచూపు ఉన్న నాయకుడు. తెలుగుజాతికి అది అదృష్టం. ఏ దేశానికి వెళ్లినా.. ఏ కంపెనీకి వెళ్లినా సాదర స్వాగతం పలుకుతున్నారంటే కారణం చంద్రబాబు. కార్యకర్తలే టీడీపీ బలం. వారి త్యాగాలను గుర్తు పెట్టుకుంటాం. మెడపై కత్తిపెట్టినా జై చంద్రబాబు, జై తెలుగుదేశం అని నినదించి ప్రాణాలు కోల్పోయిన తోట చంద్రయ్య.. స్థానిక ఎన్నికల్లో పుంగనూరులో మీసాలు మెలేసి, తొడగొట్టిన అంజిరెడ్డి తాత నాకు స్ఫూర్తి. రక్తం కారుతున్నా చివరి ఓటు వేసే వరకు బూత్‌లో నిలబడిన మంజులారెడ్డికే లోకేశ్ అండ. జై తెలుగుదేశం అన్నందుకు విజయవాడలో గాంధీ కంటిచూపు పోగొట్టుకున్నారు. అధికార గర్వంతో వై నాట్ 175 అన్నారు. ప్రజలు వై నాట్ 11 అన్నారు. చివరకు ఆ పార్టీని భూస్థాపితం చేశారు. అందరూ మిమ్మల్ని ఎన్ఆర్ఐలు అంటారు. కానీ మీరు ఎంఆర్ఐలు.. మోస్ట్ రిలయబుల్ ఇండియన్స్. మీరు అమెరికాకు వచ్చి దశాబ్దాలు గడిచినా మీ మనసు ఎప్పుడూ ఏపీ వైపే చూస్తుంది. మీ ఊరి వైపు ఉంటుంది. చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసినప్పుడు పెద్దఎత్తున బయటకు వచ్చారు. సొంత రాష్ట్రంపై ప్రేమ ఉంది కాబట్టే.. ఎన్నికలకు 6నెలలు, ఏడాది ముందు వచ్చి ఏ పదవీ.. డబ్బు ఆశించకుండా మాకు అండగా నిలిచారు. అందుకే ఎప్పుడూ లేని విధంగా 94 శాతం సీట్లు కూటమి కైవసం చేసుకుంది. రాబోయే రోజుల్లో ఈ రికార్డులు తిరగరాస్తాం. రెడ్‌బుక్ తన పని తాను చేసుకుంటూపోతోంది. చట్టాన్ని ఉల్లంఘించిన ఎవరినీ వదిలిపెట్టేది లేదు. మేం ఎలాంటి కక్ష సాధింపులకూ పాల్పడడం లేదు. నా తల్లిని అవమానించిన వారిని వదిలిపెట్టను. మీ తల్లిని అవమానించినా వదిలిపెట్టను. అయితే వారు అవమానించారని మనం అవమానించకూడదు. స్త్రీలను గౌరవించడం మన సంప్రదాయం. సమావేశానికి హాజరైన టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలకు లోకేశ్ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. తాను అమెరికాలో నాలుగేళ్లు అండర్ గ్రాడ్యుయేషన్ చేశానని, రెండేళ్లు వాషింగ్టన్ డీసీలో ప్రపంచ బ్యాంకులో పనిచేశానని తెలిపారు. స్టాన్‌ఫోర్డ్‌లో ఎంబీఏ చేశానని.. సుమారు 9ఏళ్లు ఇక్కడ ఉన్నానని, కానీ ఎన్నడూ లేని విధంగా ఈసారి డాలస్‌లో అడుగుపెట్టిన దగ్గర నుంచీ ఈ కార్యక్రమం వరకు తనకు ఘనస్వాగతం పలకడం మరచిపోలేనని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని చూస్తుంటే యువగళం నాటి రోజులు గుర్తుకు వస్తున్నాయన్నారు. ఈ సమావేశాన్ని చూసిన తర్వాత టీమ్ 11కి నిద్రపట్టదని వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో రాష్ట్రప్రభుత్వ ప్రవాసాంధ్ర వ్యవహారాల సలహాదారు, ఏపీఎన్ఆర్‌టీ సొసైటీ అధ్యక్షుడు వేమూరి రవికుమార్, ఎన్ఆర్ఐ టీడీపీ యూఎస్ఏ కో-ఆర్డినేటర్ కోమటి జయరాం, టెక్సాస్‌లోని గార్లాండ్ నగర మేయర్ డైలాన్ హెడ్రిక్ తదితరులు పాల్గొన్నారు. అమెరికాలో ఉన్న అందరూ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నారు. చదువుకుని మంచి ఉద్యోగాల కోసం ఇంత దూరం వచ్చారు. ఒక్కో కుటుంబానికి దేవుడు ఒక్కో పరీక్ష పెడతాడు. చిన్న ఎదురుదెబ్బ తగిలిందని బాధపడడం, ఆత్మహత్యలకు పాల్పడడం సరైన మార్గం కాదు. మన తల్లిదండ్రులు ఎంతో కష్టపడ్డారు. వారి గురించి కూడా ఆలోచించాలి. మీరు కేవలం జాబ్ సీకర్స్‌గా కాకుండా జాబ్ క్రియేటర్స్‌గా తయారుకావాలి. 2019లో నేను మంగళగిరిలో పోటీ చేసి ఓడిపోయాను. కానీ అధైర్యపడలేదు. కసితో పనిచేసి 91 వేల ఓట్ల మెజారిటీతో విజయం సాధించాను. 1960 నుంచి పెద్ద ఎత్తున తెలుగువారు అమెరికాకు వచ్చారు. అద్భుతంగా రాణించారు. మన గౌరవాన్ని పెంచారు. ఇప్పుడు ఆ బాధ్యత మన భుజాలపై ఉంది. ప్రతిపక్షంలో ఉండగా మాకు అండగా నిలిచిన ప్రవాసాంధ్రులను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటాం. మా కుటుంబానికి మీరు కొండంత బలం ఇచ్చారు. విదేశాల్లో ఉన్న తెలుగువారికి ఏ కష్టమొచ్చినా ఏపీఎన్ఆర్‌టీ మీకు అండగా నిలుస్తుంది.

# రాష్ట్రాన్ని గ్రోత్ ఇంజిన్‌గా మారుస్తాం

(మొదటి పేజీ తరువాయి)

గెలుపించి, నిండు మనస్సుతో ఆశీర్వదించిన తెలంగాణ నాలుగు కోట్ల ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. రెండేండ్లలో తెలంగాణను అన్ని రాష్ట్రాల్లో శిఖరాగ్రాన నిలిపేందుకు అనునిత్యం శ్రమిస్తున్నట్టు పేర్కొన్నారు."గత పాలన శిథిలాల కింద కొనఊపిరితో ఉన్న నవతరానికి కొలువుల జాతరతో కొత్త ఊపిరి పోశాం. రుణభారంతో వెన్ను విరిగిన రైతుకు దన్నుగా నిలిచి దేశానికే ఆదర్శంగా నిలిపాం. ఆడబిడ్డల ఆకాంక్షలకు ఆర్థిక మద్దతిచ్చి అదానీ, అంబానీల లెక్క వ్యాపారర ంగంలో నిలిపాం. బలహీనవర్గాల వందేండ్ల ఆకాంక్షలను కులగణనతో కొత్త మలుపులు తిప్పాం. వర్గీకరణతో మాదిగ సోదరుల ఉద్యమానికి నిజమైన సార్థకతను ఇచ్చాం. చదువొక్కటే బతుకు తెరువుకు బ్రహ్మాస్త్రం అని నమ్మి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ల నిర్మాణ యజ్ఞానికి పునాదులు వేశాం. స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీకి శ్రీకారం చుట్టాం. "జయ జయహే తెలంగాణ" అన్న ప్రజాకవి అందెశ్రీ గేయానికి, జన ఆకాంక్షల మేరకు అధికారిక గుర్తింపు ఇచ్చాం. సన్నబియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆడబిడ్డలకు ఉచిత బస్సు పథకం, రూ.500కే గ్యాస్, సన్న ధాన్యానికి రూ.500 బోనస్, కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేసే గొప్ప పథకాలన్నీ ఈ రెండేళ్ల సంక్షేమ చరిత్రకు సాక్ష్యాలు%" %.." అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. నేటి అవసరాలు తీర్చి, పేదల సంక్షేమం కూర్చి ఇదే అద్భుతమని తాము సరిపెట్టలేదని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. స్వతంత్ర భారత ప్రయాణం వందేండ్ల మైలురాయికి చేరే సందర్భం 2047 నాటికి మన తెలంగాణ ఎలా ఉండాలి? ఎక్కడ ఉండాలనే విషయమై లోతైన మథనంతో మార్గదర్శక పత్రం సిద్ధం చేసినట్టు వెల్లడించారు. గత పాలకులు కలలో కూడా ఊహించని విజన్‌కు తాము ప్రాణం పోసినట్టు ఆయన వెల్లడించారు. ప్రపంచ వేదికపై తెలంగాణ రైజింగ్ రీ సౌండ్ చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్టు చెప్పారు. భారత్ ఫ్యూచర్ సిటీ రేపటి తెలంగాణ ప్రగతికి వేగుచుక్క అని ముఖ్యమంత్రి అభివర్ణించారు. ఇప్పటి వరకు ఒక లెక్క "తెలంగాణ గ్లోబల్ సమ్మిట్" తర్వాత మరో లెక్క అని పేర్కొన్నారు. నిన్న, నేడు, రేపు..ఎప్పుడైనా ప్రజల ఆశీర్వాదమే తన ఆయుధమనీ, వారి ప్రేమాభిమానాలే తనకు సర్వమనీ, వారి సహకారమే తనకు సమస్తమని తెలిపారు. తెలంగాణ తనకు తోడుగా ఉన్నంత వరకు, తన గొంతులో ఊపిరి ఉన్నంత వరకు తెలంగాణ రైజింగ్‌కు తిరుగు లేదని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలందరికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన రెండేళ్ల విజయోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# మెస్సీతో రేవంత్ రెడ్డి టీంఫుట్‌బాల్ మ్యాచ్...

### డిసెంబర్ 13న : ఏర్పాట్లపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు సమీక్ష

**హైదరాబాద్ డిసెంబర్ 7,ప్రజావినికిడి,**
ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని జట్ల మధ్య జరగనున్న ఎగ్జిబిషన్ మ్యాచ్ ఏర్పాట్లపై తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి డి. శ్రీధర్ బాబు ఆదివారం సమీక్ష నిర్వహించారు. డిసెంబర్ 13న జరగనున్న ఈ మ్యాచ్ కోసం చేస్తున్న సన్నాహాలను తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనారెడ్డి, రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు తదితర ఉన్నతాధికారులు మంత్రులకు వివరించారు.
ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ, వేలాది మంది అభిమానులు హాజరయ్యే అవకాశం ఉన్నందున, భద్రత, సౌకర్యం దృష్ట్యా అందరూ ముందుగానే వచ్చి తమ సీట్లలో కూర్చోవాలని సూచించారు. మెస్సీకి కట్టుదిట్టమైన భద్రత కల్పిస్తామని, ఆయనతో పాటు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఇతర వీఐపీల రాకపోకల కోసం ప్రత్యేక మార్గాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. హైదరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనర్లు భద్రతా ఏర్పాట్లను నిశితంగా పర్యవేక్షిస్తున్నారని అన్నారు.
'తెలంగాణ రైజింగ్' వేడుకల్లో భాగంగా ఈ మ్యాచ్ నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవడానికి మెస్సీ స్వయంగా ఆసక్తి చూపారని భట్టి పేర్కొన్నారు. ఈ మ్యాచ్‌తో పాటు 'తెలంగాణ రైజింగ్' కార్యక్రమానికి మెస్సీని గ్లోబల్ బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది. క్రీడలు, పర్యాటకం, పెట్టుబడుల ద్వారా రాష్ట్ర ప్రతిష్ఠను ప్రపంచానికి చాటిచెప్పేందుకు ముఖ్యమంత్రి ప్రయత్నిస్తున్నారు.
ఈ మ్యాచ్ కేవలం స్నేహపూర్వకమైనదే కాదని, ఒక సామాజిక లక్ష్యం కోసం మెస్సీ ఇక్కడికి వస్తున్నారని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. 'రేవంత్ రెడ్డి 9 వర్సెస్ లియోనెల్ మెస్సీ 10' పేరుతో జరిగే ఈ మ్యాచ్‌లో సీఎం జెర్సీ నంబర్ 9 ధరించనుండగా, మెస్సీ తన ఫేమస్ జెర్సీ నంబర్ 10తో బరిలోకి దిగనున్నారు. ప్రభుత్వ పాఠశాలల నుంచి ఎంపిక చేసిన కొంతమంది విద్యార్థులకు సీఎం జట్టులో ఆడే అవకాశం కల్పించనున్నారు.

# రూ.610 కోట్ల రిఫండ్ లు

**ఇండిగో సంక్షోభంపై రంగంలోకి దిగిన కేంద్ర ప్రభుత్వం**

**ప్రయాణికులకు రూ. 610 కోట్లు వాపస్ చేసిన ఇండిగో**

**విమాన టికెట్ల ధరలపై పరిమితులు విధిస్తూ ఉత్తర్వులు**

**రీషెడ్యూలింగ్ విమానాలకు అదనపు ఛార్జీలు రద్దు**

**క్రమంగా సాధారణ స్థితికి చేరుకుంటున్న విమాన సేవలు**



**ఢిల్లీ/డిసెంబర్ 7,ప్రజావినికిడి,**
విమానయాన సంస్థ ఇండిగో ఎదుర్కొంటున్న కార్యకలాపాల సంక్షోభంపై కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ కఠినంగా వ్యవహరించింది. రద్దయిన లేదా తీవ్రంగా ఆలస్యమైన విమానాలకు సంబంధించి ప్రయాణికులకు చెల్లించాల్సిన రిఫండ్‌లను ఆదివారం రాత్రి 8 గంటలలోపు పూర్తి చేయాలని డెడ్‌లైన్ విధించిన సంగతి తెలిసిందే. ఈ ఆదేశాల మేరకు ఇండిగో ఇప్పటివరకు సుమారు రూ. 610 కోట్లను ప్రయాణికులకు రిఫండ్ చేసినట్లు మంత్రిత్వ శాఖ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపింది.
విమానాల రద్దు కారణంగా తమ ప్రయాణాలను రీషెడ్యూల్ చేసుకునే వారి నుంచి ఎలాంటి అదనపు రుసుములు వసూలు చేయరాదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రయాణికులకు తక్షణమే సహాయం అందించేందుకు, రిఫండ్, రీబుకింగ్ సమస్యలను ఆలస్యం లేకుండా పరిష్కరించేందుకు ప్రత్యేక సహాయక కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించింది.
ప్రభుత్వ జోక్యంతో ఇండిగో పనితీరు క్రమంగా మెరుగుపడుతోందని, విమానాల షెడ్యూల్స్ సాధారణ స్థితికి చేరుకుంటున్నాయని మంత్రిత్వ శాఖ పేర్కొంది. శుక్రవారం 706 విమానాలు నడపగా, శనివారానికి ఆ సంఖ్య 1,565కు పెరిగింది. ఆదివారం చివరి నాటికి 1,650కి చేరుకునే అవకాశం ఉందని అంచనా వేసింది. ఇతర దేశీయ విమానయాన సంస్థల కార్యకలాపాలు సజావుగా పూర్తి సామర్థ్యంతో నడుస్తున్నాయని తెలిపింది. ఇండిగో విమానాల రద్దుతో పెరిగిన డిమాండ్‌ను ఆసరాగా చేసుకుని టికెట్ ధరలు అమాంతం పెరగడంతో, ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని ధరలపై పరిమితి విధించింది. ఈ చర్యతో ప్రభావిత మార్గాల్లో ఛార్జీలు అదుపులోకి వచ్చాయని పేర్కొంది. అదేవిధంగా, ప్రయాణికుల నుంచి వేరుపడిన లగేజీని 48 గంటల్లోగా గుర్తించి అందజేయాలని ఆదేశించగా, శనివారం నాటికి 3,000 బ్యాగులను ఇండిగో డెలివరీ చేసింది. ఢిల్లీ, ముంబై, బెంగళూరు సహా ప్రధాన విమానాశ్రయాల్లో పరిస్థితులు సాధారణంగా ఉన్నాయని, కార్యకలాపాలు సజావుగా సాగుతున్నాయని ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్లు ధృవీకరించారు.
ప్రభుత్వ వేగవంతమైన చర్యలతో దేశవ్యాప్తంగా విమానయాన కార్యకలాపాలు వేగంగా స్థిరపడుతున్నాయని, పూర్తిస్థాయిలో సాధారణ పరిస్థితులు నెలకొనే వరకు పర్యవేక్షణ కొనసాగుతుందని మంత్రిత్వ శాఖ హామీ ఇచ్చింది.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
సోమవారం 8 డిసెంబర్ 2025

# మహిళా న్యాయవాదులకు "సబియా సుల్తానా" స్ఫూర్తిదాయకం

## సబియా సుల్తానా విశేషమైన సేవలకు ప్రశంసనీయం -హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నందా చేతుల మీదుగా సత్కారం



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ సీనియర్ న్యాయవాది,ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ సబియా సుల్తానాను హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నందా సత్కరించారు. భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకల ముగింపు వేడుకల్లో భాగంగా, సీనియర్ న్యాయవాది సబియా సుల్తానాను హైదరాబాద్‌లో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ అబిడ్స్‌లోని బొగ్గులకుంట తెలంగాణ సరస్వతి పరిషత్ ఆడిటోరియంలో నిర్వహించారు.
న్యాయమూర్తి సూరిపల్లి నందా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై సబియా సుల్తానాను శాలువాతో సత్కరించి, జ్ఞాపిక పుష్పగుచ్ఛం, ప్రశంసా పత్రం అందజేశారు. న్యాయ రంగంలో ఆమె దశాబ్దాల సేవను అలాగే అనేక మంది మహిళా న్యాయవాదులకు స్ఫూర్తి దాయకంగా ఆమె పాత్రను గుర్తిస్తూ, ఆమె అంకితభావం మరియు వృత్తిపరమైన నైపుణ్యాన్ని గుర్తించడానికి ఈ సత్కారాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.
తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజు నారాయణ ముదిరాజ్ మాట్లాడుతూ, "చట్టపరమైన అవగాహనను వ్యాప్తి చేయడంలో అదేవిధంగా చట్టపరమైన సహాయం అవసరమైన వ్యక్తులకు మద్దతు ఇవ్వడంలో సబియా సుల్తానా విశేషమైన పాత్ర పోషించారనీ ఆమె సేవలను కొనియాడారు. ఆమె సేవలు నిజంగా ప్రశంసనీయం అని " ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో న్యాయవాదులు, న్యాయ పండితులు, రాజ్యాంగ విలువలను ఆరాధించేవారు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సభ్య సుల్తాను అత్యుత్తమ గౌరవం లభించడంతో పట్టణ ప్రజలు స్నేహితులు మిత్రబృందంకు శుభాభినందనలు తెలుపుతున్నారు. సబ్యాసుల్తాన్ చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు నేరంగంలో అందిస్తున్న సేవలకు గాను లభించిన గుర్తింపు ఈ ప్రాంతానికి కూడా గౌరవ మర్యాదలు తీసుకువచ్చిందని పేర్కొంటున్నారు. తన సేవలను గుర్తించిన సంస్థకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.



# రెండేళ్లుగా అమలు కాని హామీల కోసం ప్రజావంచన కాంగ్రెస్ పాలనను నిరసిస్తూ

## బిజెపి మహాధర్నా - కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి




**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**ఆదివారం రోజు ఇంద్ర పార్క్ వద్ద నిర్వహించిన మహాధర్న కార్యక్రమం విజయవంతం చేయడానికి బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ భారతీయ జనతా పార్టీ డివిజన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రావు ఆధ్వర్యంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పార్టీ డివిజన్ నాయకులతో కలిసి బయలుదేరడం జరిగింది.

# రాక్షస పాలన అంతమొందించి అభివృద్ధికి పట్టం కట్టండి...

## ఎక్లాస్ ఖాన్ పెట్ సర్పంచ్ అభ్యర్థి ఎల్లనమోని శ్రీనివాస్ యాదవ్..

## ఎక్లాస్ పేట గ్రామంలో జోరుగుగా కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం..






**ప్రజావినికిడి,(షాద్ నగర్):**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఎక్లాస్ ఖాన్ పేట గ్రామంలో రాక్షస పాలనను అంతమొందించి అభివృద్ధి బాటలు వేయాలని ఎక్లాస్ ఖాన్ పేట కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఎల్లనమోని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. పంచాయతీ ఎన్నికలల్లో బాగంగా ఎక్లాస్ ఖాన్ పేట గ్రామం నుండి ఎల్లనమోని శ్రీనివాస్ యాదవ్ సర్పంచ్ అభ్యర్థి గా నామినేషన్ దాఖలు చేశారు. ఈ మేరకు తన ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఏ ఒక్కరిని కదిలించిన ఆవేదన,భయం కనబడుతుందని,గత 10 సంవత్సరాలు గ్రామంలో అరాచకాలు,అన్యాయాలు మాత్రమే జరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. జన నేత ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మనకు అండగా ఉన్నారని అన్నారు. గ్రామంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో ఇందిరమ్మ ఇండ్లు,ప్రభుత్వ సంక్షేమ పథకాలు తీసుకువచ్చామని,తనను సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని మరింత అందంగా తీర్చి దిద్దుతనని అన్నారు. 11 వ తారీకు జరగబోయే ఎన్నికలలో నిర్భయంగా వచ్చి కత్తెర గుర్తుకు ఓటేసి గ్రామ అభివృద్ధికి బాటలు వేయాలని కోరారు.

# అభివృద్ధి చేస్తా ఆదరించండి

## దొంతికుంట తండా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పాత్లవత్ శ్రీనివాస్..

## దొంతికుంట తండాలో జోరుగా సాగుతున్న ఎన్నికల ప్రచారం



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం దొంతికుంట తండా పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా మీ ఆశీర్వాదంతో మీ ముందుకు మీ బిడ్డనై వస్తున్న తనను ఆశీర్వదించాలని దొంతికుంట తండా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పాత్లవత్ శ్రీనివాస్ నాయక్ అన్నారు. పంచాయతీ ఎన్నికలలో బాగంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా శ్రీనివాస్ నాయక్ సర్పంచ్ బరిలో ఉన్నారు. ఈ మేరకు ఆదివారం తన ప్రచారాన్ని కొనసాగించారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ, తనను గెలిపిస్తే ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని అన్నారు. అదే విధంగా గ్రామంలో తనను గెలిపిస్తే గ్రామంలో సేవాలాల్ మారెమ్మ గుడి,గ్రామ పంచాయతీ బిల్డింగ్, అంగన్వాడీ బిల్డింగ్,విధి విధికి సీసీ రోడ్లు,విధి విధికి సోలార్ విద్యుత్ లైట్లు,గ్రామ పంచాయతీ దగర ఫిల్టర్,వాటర్ షెడ్,ప్రభుత్వం నుండి ఏ పథకాలు వచ్చినా ప్రజలకు అందేలా కృషి చేస్తానని,ముఖ్యంగా ప్రతి ఆడబిడ్డ పెళ్లికి 51 వేలు అందేలా ఆర్థిక సహాయం,అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను సైతం అందజేస్తామని అన్నారు.



# జంగీర్ పీర్ దర్గాను దర్శించిన టీఎన్జీవో నేత రాజ్ కుమార్..

**ప్రజావినికిడి, (నాంపల్లి):**టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ అసోసియేట్ ప్రెసిడెంట్,టీఎన్జీవోస్ యూనియన్ స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ హైదరాబాద్ అధ్యక్షుడు రాజ్ కుమార్ దంపతులు జంగీర్ పీర్ దర్గాను సందర్శించి చాదర్ ను సమర్పించారు. టీఎన్జీవోస్ నేతలు, ఉద్యోగులు సుఖ సంతోషాలతో ఉండాలని జంగీర్ పీర్ దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# మల్కారం గ్రామ అభివృద్ధి నా లక్ష్యం..

## ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించండి.. సర్పంచ్ అభ్యర్థి ఇటుకపల్లి శ్రీశైలం..

## మల్కారం గ్రామ ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే అభివృద్ధి పథం లో ఆదర్శవంతమైన గ్రామంగా మారుస్తా..

## ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్న ఇటుకపల్లి శ్రీశైలం..







**ప్రజావినికిడి, (శంషాబాద్):డిసెంబర్ 7,**మండల పరిధిలోని మల్కారం గ్రామపంచాయతీని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడం తన లక్ష్యం అని, ఉంగరం గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని ఆయన అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల పరిధిలోని మల్కారం గ్రామంలో ఆదివారం ఉదయం ఆయన విరివిరిగా తిరుగుతూ ప్రచారం నిర్వహించారు తన ఉంగరం గుర్తును అందరికీ చూపిస్తూ తప్పకుండా ఉంగరం గుర్తుపై ఓటు వేసి తనను భారీ మెజార్టీతో సర్పంచిగా గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో ఇటుకపల్లి శ్రీశైలం మాట్లాడుతూ, మల్కారం గ్రామపంచాయతీ ని అన్ని రంగాల్లో అభివృద్ధిపరిచే విధంగా నా శాయశక్తుల కృషి చేస్తానని ముఖ్యంగా తాగునీటి సౌకర్యం, అదేవిధంగా సిసి రోడ్లు, పారిశుద్ధ్య నిర్వహణ, డ్రైనేజీ నిర్మాణ పనులతో గ్రామాన్ని ఒక ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దే అవకాశం గ్రామ ప్రజలు కల్పించాలని ఆయన ప్రజలను కోరుతున్నారు. గతంలో పనిచేసిన సర్పంచులు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నారన్నారు. తనకు అవకాశం ఇస్తే గ్రామంలో సమస్యలన్నిటిని ఒక్కొక్కటిగా గుర్తించి వాటిని అంచలంచలుగా పరిష్కారం చేసి గ్రామాన్ని మండలంలోని ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతానని ఆయన చెప్పారు గ్రామస్తులు అందరూ తనకు మద్దతు పలుకుతున్నారని ఎంతో సంతోషంగా ప్రచారంలో పాల్గొంటున్నారని వారందరి ఆశీస్సులు తనకు లభిస్తున్నాయి గనుక తాను ఈ ఎన్నికల్లో తప్పకుండా విజయం సాధిస్తానని ఆశ కలుగుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ 11వ తేదీన జరగనున్న ఎన్నికల్లో ఉంగరం గుర్తుపై ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నానని ఆయన అన్నారు. ప్రచారంలో కార్యకర్తలు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలపరిచిన దౌపాటి అశ్విని రవి నీ గెలిపించాలి..



**ప్రజావినికిడి, (హైదరాబాద్):** జనగామ జిల్లా దేవరుప్పల మండల ధర్మపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రస్తుతం హైదరాబాదులో నివాసం ఉంటున్న అందరూ సమిష్టిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి దౌపాటి అశ్విని రవి కి ఓటు వేయాలని నిర్ణయించుకున్నట్లు తాజా మాజీ సర్పంచ్ బజ్జూరి అశోక్, సీనియర్ నాయకులు బింగి యకయ్య, కన్నెవేని రవి లు తెలిపారు. గ్రామ అభివృద్ధికి బాట వేయడానికి అభ్యర్థి దౌపాటి అశ్విని రవి లకు అండగా నిలవాలని,అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ కార్యకర్తలకు,గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వేశమల్ల శ్రీను, పిట్టలు అంజయ్య, బొబ్బల నరేష్,నర్ర యాకయ్య,బజ్జూరి రవి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక




## దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం



**వాజేడు డిసెంబర్ 6,ప్రజావినికిడి**

మండల పరిధిలోని అయ్యావారిపేట గ్రామంలో మర్రి రాజన్న అనే వ్యక్తి అయ్యావారిపేట గ్రామంలో అనారోగ్య సమస్యలతో బాధపడుతూ శుక్రవారం నాడు మరణించాడు. పేదవారు కావడంతో ఈ విషయం తెలుసున్న అయ్యావారిపేట గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ ప్రస్తుత బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మడకం బెనిని, వాజేడు మండల బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు కొత్తగట్టు సాంబంమూర్తి, పార్టీ కార్యకర్తలు పార్దేవ దేహానికి నివాళులర్పించి దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం మూడు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో దనిశెట్టి రాంబాబు, కాట నవీన్, రామచంద్రం, మహేష్, కోటేష్,రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి 18 వ మహా పడిపూజ



**నాగోల్‌బీ ప్రతినిధి, డిసెంబర్, 7 (ప్రజా వినికిడి)**

నాగోల్ బండ్లగూడ పరిధి ఎగ్గె మల్లేశం ఫంక్షన్ హాల్ లో మెట్టు మురళి గౌడ్ ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి 18వ మహాపడిపూజ గురు స్వామి పల్లె మహేష్ గౌడ్ సమక్షంలో ఆదివారం కన్నుల పండుగ నిర్వహించారు. హరినామ కీర్తనలతో ఆ ప్రాంగణమంతా మారుమరోగింది. సుమారు 500 మందికి పైగా అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.
ప్రెసిడెంట్ భవాని శంకర్ గౌడ్, మెట్టు మణికంఠ గౌడ్,ఓబిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల సురేందర్ యాదవ్, నాగోల్ డివిజన్ మాజీ కార్పొరేటర్ చెరుకు ప్రశాంత్ గౌడ్,మెట్టు రవీందర్ గౌడ్,సుర్వి రాజు గౌడ్,పంగ శ్యాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



## దిగ్విజయంగా జయించు మినిస్ట్రీస్ 19వ వార్షికోత్సవ వేడుకలు,క్రిస్మస్ వేడుకలు






**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**

మనసురాబాద్ పరిధి సరస్వతి నగర్ లోని జయించు మినిస్టర్స్ 19వ వార్షికోత్సవ వేడుకలు,క్రిస్మస్ వేడుకలు వ్యవస్థాపకులు పాస్టర్ జార్జ్ గ్రేస్ కుమారి ఆధ్వర్యంలో శనివారం నాడు ఎంతో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య ప్రసంగికులుగా ఎల్బీనగర్లోని రివైవ్ చర్చ్ వ్యవస్థాపకులు పాస్టర్ మోజెస్ పాల్గొని చక్కని ఉపమానాలతో సువార్తను అందించి ఆ యేసు గొప్పతనాన్ని వివరించారు. జయించు మినిస్ట్రీస్ నిర్వాహకులు ఇలాగే ప్రతిఏటా వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. వాళ్లకి శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్య అతిథులుగా ఎల్బీనగర్ పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్ హనరెబుల్ ప్రెసిడెంట్ అండ్ ఫౌండర్ బిషప్ డాక్టర్ ఎంఎస్ దయానంద్ పాల్గొని సువార్త అందించారు. ఆ యేసు దయ వల్ల ప్రజలందరూ బాగుండాలని కోరారు. అట్లాగే బిషప్ నూనె వినోద్ కుమార్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. జయించు మినిస్టర్స్ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వ్యవస్థాపకులు గ్రేస్ కుమారి మాట్లాడుతూ, గత 19 ఏళ్ల నుండి ఇక్కడ వార్షికోత్సవ వేడుకలు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించుకుంటామని అన్నారు. ఇందులో భాగంగా ప్రతి సంవత్సరం గుడ్ షెఫర్డ్ ఆర్ఫనేజ్ నుండి చిన్నారులు ఇక్కడికి విచ్చేసి సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొంటారని,ఆ తర్వాత చర్చి నుండి వారికి బట్టలు పంపిణీ

ప్రేమ విందు చేయడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ క్రిస్టియన్ మైనార్టీ చైర్మన్ దీపక్ జాన్ పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. చివరిలో కేక్ కట్టింగ్ కూడా చేశామని,ప్రేమ విందు కూడా అందించామని అన్నారు. ఈ వేడుకలను ఇంత విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ఏబి ప్రసాద్, దైవజనులు,దైవ సేవకులు,విశ్వాసులు, పిల్లలు,పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కూటమి అభ్యర్థి నే గెలిపించండి.

### గొడ్డే సరోజినీ అమ్మ గెలిపే లక్ష్యంగా కాంగ్రెస్ బిఆర్ఎస్ కార్యకర్తల విస్తృత ప్రచారం

**వాజేడు డిసెంబర్ 7,ప్రజావినికిడి,**

పేరూరు గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజలంతా ఏకపక్ష అభిప్రాయంతో ఈ నెల 17న జరగబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన గొడ్డే సరోజినీ అమ్మ ను భారీ మెజారిటీతో గెలిపించడం కోసం కాంగ్రెస్ ,టిఆర్ఎస్,బిజెపి పార్టీలు కూటమిగా ఏర్పడి గొడ్డే సరోజినీ అమ్మ ను సర్పంచ్ గా గెలిపించి, దివంగత నేత మాజీ సర్పంచ్ గొడ్డే నాగేశ్వరరావు రుణం తీర్చుకోవడానికి ప్రజలందరూ ఆసక్తి గా ఎదురు చూస్తున్నారని,సుమారుగా 20 సంవత్సరాలకు పైగా గొడ్డే నాగేశ్వరరావు పేరూరు గ్రామపంచాయతీకి సర్పంచ్ గా అనేక సేవలు అందించారు. గ్రామ అభివృద్ధి కోసం నిత్యం ప్రజల్లోనే ఉంటూ ప్రజల కష్టసుఖాలు తెలుసుకొని వారిలో ఒకటిగా నిలిచారు. వారి మరణం తర్వాత రెండుసార్లు పోటీ చేసినప్పటికీ ఓటమిపాలైనా పార్టీని నమ్ముకున్న కార్యకర్తలే తన కుటుంబంగా భావిస్తూ దశాబ్ద కాలముగా గొడ్డే శరత్ కుమార్ పార్టీలోనే పనిచేస్తు కార్యకర్తలను కాపాడుకుంటున్నారు.



నామినేషన్ వేస్తున్న గొడ్డె. సరోజినీ...



గ్రామంలోని ఇతర రాజకీయ నాయకులు గొడ్డే శరత్ పట్ల అసత్య ప్రచారాలను చేస్తూ తిరుగుతున్నారని అవన్నీ నమ్మద్దని,ఎప్పటికీ కాంగ్రెస్ పార్టీలోనే ఉంటానని,గొడ్డే శరత్ కుమార్ అన్నాడు. గొడ్డే నాగేశ్వరరావు సతీమణి గొడ్డే సరోజినీ అమ్మ ను భారీ మెజారిటీతో సర్పంచ్ గా పేరూరు పంచాయతీలో గెలిపిస్తామని ప్రజలందరూ ఎదురుచూస్తున్నారన్నారు. ప్రచారంలో భాగంగా ఆదివారం మొదటి వార్డులో గొడ్డే సరోజినీ అమ్మ ప్రజలందరితో కలిసి ప్రజల అభిప్రాయాలు తెలుసుకొని ప్రజలకు%ష్టష్ట% ఎప్పటికీ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. గొడ్డే సరోజినీ అమ్మ మొదటి వార్డు ఆడపడుచులంతా మద్దతుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో శరత్ కుమార్ , తల్లడి రమేష్,తుమ్మ %జ% నాగేశ్వరరావు, తుమ్మ ఎర్రబాబు, జట్ల సంతోష్, జగన్, చిన్ని, పట్టణ రఘుపతి, యలం సర్వేష్ , సారిక రాజశేఖర్,గుడివాడ వెంకటేశ్వర్లు, తిప్పనపల్లి నాని బాబు, నరసింహారావు, చిరంజీవి, వెంకన్న, తరికెళ్ల మల్లయ్య, తిప్పనపల్లి సత్యం, అరికిల్ల సురేష్ , సర్వేష్ , అరికిల్ల సమ్మయ్య,తిప్పనపల్లి రమేష్ ,రవీందర్ , లంక రమేష్ పాల్గొన్నారు.

## గ్లోబల్ సమ్మిట్‌కు సర్వం సిద్ధం

**హాజరుకానున్న 44కుపైగా దేశాల ప్రతినిధులు**

**పెట్టుబడులకు ఆహ్వానం, ప్రభుత్వ సహకారంపై చర్చ**

**మధ్యాహ్నం సదస్సును ప్రారంభించనున్న గవర్నర్**

**హైదరాబాద్ డిసెంబర్ 7,ప్రజావినికిడి,**

తెలంగాణలో ఉన్న అపార అవకాశాలను వివరించి పెట్టుబడులను ఆకర్షించటం, యువతకు ఉపాధి కల్పించటమే లక్ష్యంగా రెండు రోజుల గ్లోబల్ సమ్మిట్‌కు సర్వం సిద్ధమైంది. ఇందుకోసం భారత్ ఫ్యూచర్ సిటీలో అత్యంత అద్భుత ఏర్పాట్లను పూర్తిచేసింది. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో 44కుపైగా దేశాల నుంచి 154 మంది అంతర్జాతీయ ప్రతినిధులు హాజరుకానున్నారు. విశ్వవా ప్తంగా పేరెన్నిక గల కంపెనీల నుంచి యాజ మాన్య ప్రతినిధుల బృందాలు ఈ సమ్మిట్‌లో పాల్గొనబోతు న్నాయి. అమెరికా నుంచే 46 మంది వివిధ కంపెనీల ప్రతినిధులు తరలిరానున్నారు. సోమవారం మధ్యాహ్నం ఒకటిన్నరకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ లాంఛనంగా ప్రారంభించనున్నారు. ప్రారంభసభకు రెండువేల మంది దేశ, విదేశాల ప్రతినిధులు హాజరుకానున్నారు. సమ్మిట్‌లో వివిధ అంశాలపై నోబెల్ బహుమతి గ్రహీత అభిజిత్ బెనర్జీ, ట్రంప్ మీడియా–టెక్నాలజీ గ్రూప్ సీఈఓ ఎరిక్ స్వైడర్, వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సీఈవో జెరెమీ జుర్గెన్స్, నోబెల్ శాంతి బహుమతి గ్రహీత కైలాష్ సత్యార్థి, బయోకాన్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ చైర్‌పర్సన్ కిరణ్ మజుందార్–షా, తదితరు లు ప్రసంగించనున్నారు. మధ్యాహ్నం రెండున్నర గంటలకు సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగిస్తారు. తెలంగాణలో ప్రజాపాలన, పెట్టుబడుల అవకాశాలు, ప్రభుత్వం వైపు నుంచి అందించే సహకారం, విజన్ 2047 డాక్యుమెంట్ లక్ష్యాలు, భారత్ ఫ్యూచర్ సిటీపై ముఖ్యమంత్రి అతిథులకు వివరిస్తారు. రెండు రోజుల్లో మొత్తం 27 అంశాలపై సెషన్లు జరుగుతాయి. ఇందుకు వీలుగా సెమినార్ హాళ్లను అధికారులు సిద్ధం చేశారు. గ్లోబల్ సమ్మిట్‌కు









వచ్చే అంతర్జాతీయ, దేశీయ అతిథులు, పెట్టుబడిదారులకు తెలంగాణతో పాటు హైదరాబాద్ ప్రత్యేకతలు తెలిసేలా ప్రచార సామాగ్రిని సిద్ధంచేశారు. ఎయిర్ పోర్టు నుంచి ఫ్యూచర్ సిటీలో వేదిక వరకు వివిధ రూపాల్లో వీటి ప్రదర్శన ఉంటుంది. అలాగే హైదరాబాద్ వ్యాప్తంగా అత్యాధునిక టెక్నాలజీతో ప్రత్యేకంగా ప్రచార ఏర్పాట్లు జరిగాయి. లైటింగ్ ప్రొజెక్షన్, త్రీడీ ప్రొజెక్షన్ మ్యాపింగ్, ఎయిర్ పోర్టు అప్రోచ్ రోడ్‌లో ఎల్ఈడీ స్క్రీన్‌ల ద్వారా విభిన్న ప్రదర్శనలు ఉంటాయి. సబ్జెక్టులపై చర్చల తర్వాత ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ కీరవాణి సంగీత కచేరి అతిథులను అలరించనుంది. అలాగే తెలంగాణ ప్రత్యేక నృత్య రూపాలైన కొమ్ము కోయ, బంజారా, కోలాటం, గుస్సాడీ, ఒగ్గుడోలు, పేరిణి నాట్యం, బోనాల ప్రదర్శనతో సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన ఉంటుంది. మరోవైపు నాగార్జున సాగర్ దగ్గర ఉన్న ప్రపంచంలోనే అతిపెద్ద వారసత్వ బౌద్ధ థీమ్ పార్కు అయిన బుద్ధవనం పర్యటనకు దౌత్య బృందం వెళ్లేలా టూరిజం శాఖ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. సదస్సు జరిగే రెండు రోజుల పాటు హాజరైన అందరి కీ పసందైన హైదరాబాదీ బిర్యానీతో పాటు, తెలంగాణ ప్రసిద్ధ వంటకా లతో భోజనాలను అందించేందుకు వంటశాలలు సిద్ధమయ్యాయి. ఇక అతిథులను తెలంగాణ పర్యటన ఎప్పటికీ గుర్తుండి పోయేలా గ్లోబల్ సమ్మిట్ డెలిగేటకు ప్రత్యేక సావనీర్లకు కూడిన బహుమతిని ప్రభుత్వం తరపున అందించనున్నా రు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లోగో పాటు, పోచంపల్లి ఇక్కత్‌శాలువా, చేర్యాల కళాకృతులు, హైదరాబాదీ అత్తర్, ముత్యాలతో కూడిన నగలను ఈ సావనీర్‌లో పొందుపరుస్తారు. అలాగే తెలంగాణకే ప్రత్యేకమైన వంటలైన ఇప్ప పువ్వు లడ్డు, సకినాలు, చెక్కలు, బాదం కీ జాలి, నువ్వుల ఉండలు, మక్క పేలా లతో కూడిన మరో ప్రత్యేక బాస్కెట్‌ను కూడా అతిథులకు అందించనున్నారు.

## రెండో దశలో.. 415 మంది సర్పంచ్‌లు ఏకగ్రీవం

**హైదరాబాద్‌డిసెంబర్ 7,ప్రజావినికిడి,**



రాష్ట్రంలో రెండో దశ పంచాయతీ ఎన్నికల్లో రికార్డు స్థాయిలో సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. రాష్ట్రంలో 193 మండలాల్లోని 4,332 పంచాయతీలు, 37,440 వార్డులకు మొదటి దశలో నిర్వహిచే ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల తుది వివరాలను ఎన్నికల సంఘం అధికారులు ఆదివారం వెల్లడించారు. అత్యధికంగా కామారెడ్డిలో 44, ఈ తర్వాత నల్లగొండ, నిజామాబాద్ జిల్లాల్లో 33 చొప్పున, ఖమ్మం, సూర్యపేట జిల్లాల్లో 23 చొప్పున సర్పంచ్‌లు ఏకగ్రీవమయ్యాయి. అత్యల్పంగా కుమరంభీం ఆసీఫాబాద్‌లో1, ఆ తర్వాత మంచిర్యాలలో2, పెద్దపల్లిలో 3 గ్రామపంచాయతీలు ఏకగ్రీవమ య్యాయని ఎన్నికల సంఘం తెలిపింది. వార్డుల వారీగా రెండో దశలో మొత్తం 38,322 వార్డుల్లో 8,304 ఏకగ్రీవమయ్యాయి. అత్యధికంగా కామారెడ్డిలో 776, ఆ తర్వాత నిజామాబాద్‌లో 674, నల్లగొండలో 553, అత్యల్పంగా వరంగల్‌లో 97, ఆ తర్వాత మంచిర్యాలలో 11, హన్మకొండలో 120 వార్డులు ఏకగ్రీవమైనట్టు ఎన్నికల సంఘం పేర్కొంది. మొత్తం 4,332 పంచాయతీల్లో 395 ఏకగ్రీవం కాగా, 5 స్థానాల్లో నామినేషన్లు దాఖలు కాలేదు. 3,932 గ్రామల్లో ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం 38,322 వార్డుల్లో 8,304 ఏకగ్రీవం కాగా, 107 స్థానాల్లో నామినేషన్లు దాఖలు కాలేదు. తుది లెక్కల ప్రకారం 7,584 మంది సర్పంచ్ పదవికి వేసిన నామినేషన్లను ఉపసంహరిం చుకోగా, 13,128 మంది అభ్యర్థులు బరిలో మిగిలారు. అలాగే మొత్తం 38,322 వార్డుల్లో 10,427 మంది నామినేషన్లను ఉపసం హరించు కోగా 78,158 అభ్యర్థులు బరిలో నిలిచారు. సర్పంచ్ కోసం ఒక్కో స్థానానికి 3.3 చొప్పున, వార్డులకు ఒక్కో స్తానానికి 2.5 సగటున పోటీలో ఉన్నారు. నామి నేషన్ల ఉపసంహరణ అనంతరం తుది జాబితాను ప్రకటించి ఆల్ఫాబెటికల్ వారీగా ఎన్నికల గుర్తులను కేటాయించారు. ఇద్దరు ఒకే పేరుతో ఉంటే ఇంటి పేరు, వృత్తిని పరిగణంలోకి తీసుకుని రిటర్నింగ్ అధికారి గుర్తును కేటాయిం చారు. డిసెంబర్ 14న ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి

రాష్ట్రంలో రెండో దశలో ఎన్నికలు జరుగుతున్న 4,332 పంచాయతీల్లో 5 గ్రామాలు ఎన్నికలకు దూరంగా ఉన్నాయి. నల్లగొండ జిల్లాలో 2, కొత్తగూడెం, మంచిర్యాల, వరంగల్ జిల్లాల్లో ఒక్కో గ్రామంలో పోటీకి అభ్యర్థులెవరూ ముందుకు రాలేదు. అలాగే 38,322 వార్డులకు గాను 107 వార్డులో కూడా ఎవరూ పోటీకి ఆసక్తి చూపక పోవడంతో ఒక్క నామినేషన్ దాఖలు కాలేదని ఈసీ తెలిపింది. అత్యధికంగా నల్లగొండ జిల్లాలో 26, ఆ తర్వాత కొత్తగూడెం జిల్లాలో 13, మంచిర్యాల, ఆసీఫాబాద్ జిల్లాల్లో 12 స్థానాల చొపున నామినేషన్లు వేసేందుకు ఎవరూ ముందుకు రాలేదు.

# పాఠాలు నేర్చుకోని కాంగ్రెస్ నేతలు !

**డిసెంబర్ 7,ప్రజావినికిడి,**
అసమర్థ రాజకీయాల వల్ల ప్రజా సమస్యలపై పోరాడడంలో కాంగ్రెస్ విఫలం అవుతూనే ఉంది. కాంగ్రెస్ అధ్యక్ష బాధ్యతలను చేపట్టాక రాహుల్ వైఫల్యం చూశాం. ఆయన ఓ రకంగా పారిపోయాడనే చెప్పాలి. దేశం ఎదుర్కొంటున్న సమస్యలపై స్పష్టమైన అవగాహన లేదు. అందుకే రాహుల్ ఎప్పుడూ విఫల నాయకుడిగానే ఉంటున్నారు. మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలంటే ఓ ఎజెండా ఉండాలి. కానీ రాహుల్‌కు అలాంటిదేమీ లేదని గత పదేళ్లుగా చూస్తూనే ఉన్నాం. ఓట్ చోరీ, గద్దీ చోడ్ అంటూ నినాదాలు, పార్లమెంట్ సమయాన్ని వృధా చేయడం, పేరుకు ఖర్గేను అధ్యక్షుడిని చేయడం వంటివన్నీ పనిచేయవని గుర్తిచడం లేదు. వంశపారంపర్య రాజకీయాలు చేయడం మానుకోవడం లేదు. వారి ఇంటినుంచే ముగ్గురు ఎంపిలో ఉన్నారు. తల్లీకొడుకు, కూతురు ఎంపిలు. అల్లుడు రాబర్ట్ వాద్రా కూడా రెడీగా ఉన్నాడు. పాదయాత్ర తప్ప రాహుల్ చేసింది, దేశానికి ఒరగబెట్టిందీ ఏమీ లేదు. గత పదేళ్ల యూపిఎ పాపాలను ప్రజల మరచిపోలేదు. మోడీ పాలనను, మోడీ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడానికి పార్లమెంట్ మంచి వేదిక. అయితే సమస్యలను ఎండగట్టే ప్రయత్నం చేయకుండా కేవలం..రచ్చ చేయడం ద్వారా మాత్రమే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని చూస్తోంది. అలా చేసి గత ఎన్నికల్లో ధమాల్ మంది. మరో నాలుగేళ్ల వరకు ఆ అవకాశం లేదు. ఈ లోగా కాంగ్రెస్ అంతర్గత సమస్యలను పరిష్కరించుకోవడం, ప్రజా సమస్యలపై దీర్ఘకాలిక పోరాటం చేయడం విపక్ష నేతగా రాహుల్ పనిచేయాలి. కర్నాటకలో సిఎం కుర్చీ కోసం కుమ్ములాటలు సాగుతున్నాయి. దీనిని సమర్థంగా పరిష్కరించే ధైర్యం రాహుల్‌కు లేదు. ఎందుకంటే కరవమంటే కప్పకు..విడవమంటే పాముకు కోపం అన్నట్లుగా కర్నాటక వ్యవహారం ఉంది. రెండున్నరేళ్లు అయ్యింది కనుక డికె శివకుమార్‌కు ఒప్పందం ప్రకారం సిఎం సీటు అప్పగించాలి. దీనిని కూడా సమర్థంగా నిర్వహించలేక పోతున్నారు. పార్టీ అధిష్ఠానం ఆదేశం మేరకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఆ పదవిని ఆశిస్తున్న డీకే శివకుమార్ మధ్య ఇటీవల బ్రేక్ ఫాస్ట్ మీటింగ్‌లు జరిగాయి. అయినంత మాత్రాన సమస్య సమిసిపోదు. ఏం చేయాలో కాంగ్రెస్ అధ్యక్షుడు గా ఉన్న కార్నాటక నేత ఖర్గేకే తెలియదు. సమస్యను పరిష్కరించే సత్తా ఖర్గేకు లేదు. ఇంటిపోరునే పరిష్కరించుకోలేని నేతలు బిజెపిపై వేలెత్తి చూపడం ప్రజలు గమనించడం లేదనుకుంటే ఎలా? వీరి సమర్థత ఎలాంటిదో దీనిని బట్టి తెలుసుకోవచ్చు. కష్టకాలంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని గాడిన పెట్టేందుకు కఠిన నిర్ణయాలు తీసుకోవడానికి పార్టీ



హై కమాండ్ సుముఖంగా లేదు. అంతెందుకు శశిథరూర్ లాంటి వారిని కంట్రోల్ చేసుకునే ధైర్యం లేదు. అంతకుమించి రాజకీయ నైపుణ్యం రాహుల్‌కు లేదు. వందిమాగధులు చెప్పింది విని తలూపే రాహుల్‌కు రాజకీయ నాయకత్వ లక్షణాలు అస్సలు లేవు. అందుకే విఫల విపక్షంగా ఉండడం వల్లనే మోడీ ఓ రకంగా నిరంకుశ నేతగా ఎదిగారని చెప్పాలి. పార్టీలో సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు అవసరమైన కఠిన నిర్ణయాలు తీసుకోగల తెగువ, సత్తా పార్టీ నాయకత్వానికి లేవని చెప్పాలి. గత సార్వత్రక ఎన్నికలలో కాంగ్రెస్ బతికి బట్టకట్టింది. అది కేవలం మోడీపై వ్యతిరేకత కారణంగానే అని చెప్పాలి. ఈ పరిస్థితి కారణంగా రాహుల్‌గాంధీ నాయకత్వం పట్ల ప్రజల్లో నమ్మకం పెరిగిందని చెప్పడానికి లేదు. సొంత పార్టీ నేతల నుంచి ఆదరాభిమానాలు కూడా ఇప్పుడు పెద్దగా దక్కడం లేదు. కర్నాటక, తెలంగాణల్లో స్థానిక పరిస్థితులు, స్థానిక నేతల వ్యూహాలే కాంగ్రెస్‌ను గెలిపించగలిగాయి. భారత రాజ్యాంగ ప్రతిని వెళ్లిన ప్రతిచోటా ఎత్తిచూపుతూ జాతి నిర్మాణానికి అంటూ ఆయన నినాదాలను వల్లె వేసినంత మాత్రాన కాంగ్రెస్ బతికి బట్టకట్టడం జరగదు. అనివార్యంగానే నెహ్రూ కుటుంబంపై ఉన్న ఆదరణతో కాంగ్రెస్ శ్రేణులు రాహుల్ నాయకత్వాన్ని అంగీకరించాయి. కాంగ్రెస్‌కు తిరుగులేని నాయకుడుగా ఆయన ఆవిర్భవించారు. మరి పార్టీపై మరింత పట్టు సాధించేందుకు ఆయన పూనుకున్నారా.. అంటే లేదనే చెప్పాలి. పార్టీ కార్యకలాపాలు అన్నిటినీ స్వయంగా పర్యవేక్షిస్తున్న దాఖలాలు లేవు. పార్టీ సంస్థాగత వ్యవహారాలను చాలావరకు తన విధేయులకు, మరీ ముఖ్యంగా కేసీ వేణుగోపాల్ లాంటి వరికి అప్పగించారు. ఆయన సూచనల మేరకే కర్నాటకలో మొన్న డికె శివకుమార్, సిద్దరమాయ్యలు పరస్పరం అల్పాహార విందు ఇచ్చుకున్నారు. ఇది చల్లారదని తెలుసు. సీటుకోసం పోటీలో సిద్దరామయ్య పట్టువీడడం లేదు. తనకు న్యాయంగా దక్కాల్సిన సిఎం సీటు దక్కలేదన్న ఆగ్రహంతో డికె ఉన్నారు. కర్ణాటక కాంగ్రెస్‌లోని అంతర్గత సమస్యను గట్టిగా పరిష్కరించలేని నాయకుడు రాహుల్. ఇదే పరిస్థితి రేపు తెలంగాణలో కూడా వస్తుంది. అధికారాన్ని నిలబెట్టుకునేందుకు ఒకరు, కైవసం చేసుకునేం దుకు మరొకరు కలహించుకుంటుండం అన్నది కాంగ్రెస్ నైజం. ఏ రాష్ట్రంలో అయినా ఇది పరిపాటిగా వస్తుంది. అందుకే కర్నాటక వ్యవహారంల పార్టీ హై కమాండ్ ఆ ఇద్దరినీ పిలిచి సమదుదాయించలేక పోతున్నది.దీనికి కారణం కాంగ్రెస్ కేంద్రంలో అధికారంలో లేకపోవడమే. కాంగ్రెస్ అధికారంలో ఉంటే రాష్ట్రాల్లో రాజకీయాలు నెరపడం సులువు. అటువంటి పరిస్థితులు ఇప్పుడు బొత్తిగా లేవు. అధికారం అన్నది కాంగ్రెస్‌కు చరిత్రగా మారింది. పార్టీలో నాయకుల మధ్య ఘర్షణలను సామరస్య పూర్వకంగా పరిష్కరించగల రాజకీయ సత్తా రాహుల్‌కు లేదు. నాయకత్వ తగాదాలకు పరిష్కారించగలిగే వ్యూహకర్తలు లేరు. గతంలో రాజస్థాన్‌లోనూ, ఛత్తీస్‌గఢ్‌లోనూ ఈ పద్ధతిని అనుసరించేందుకు జరిగిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. పార్టీలో అంతర్గత కలహాలు పెరిగిపోయాయి. ఫలితంగా ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వాలు పరాజయం పాలయ్యాయి. తాజాగా మితిమీరిన ఆత్మవిశ్వాసంతో బీహార్‌లో ఓటమి చవిచూసింది. ఓట్ చోరీ అని ప్రచారం చేసినా ఫలించలేదు. ప్రజల్లో ఉంటూ పోరాటాలు చేయడం నేర్చుకోవాలి. నినాదాలు కాకుండా విధానాలతో ముందుకు సాగాలి. అప్పుడే కాంగ్రెస్ బతికి బట్టకట్టగలదు.

## వెనిజులా లక్ష్యంగా అమెరికా దాడులు

### మళ్లీ ఉద్రిక్తతలు పెరిగే అవకాశాలు

వాషింగ్టన్,**డిసెంబర్ 7,ప్రజావినికిడి,** వెనిజులా లక్ష్యంగా అమెరికా కరేబియన్ సముద్రతీర ప్రాంతంలో దాడులను కొనసాగిస్తుంది.. మాదకద్రవ్యాలు అక్రమ రవాణా చేస్తున్నదన్న నెపంతో ఒక పడవపై అమెరికా వైమానికి దాడి చేసింది. ఈ దాడిలో నలుగురు మృతి చెందారని పెంటగాన్ వెల్లడించింది.. ఉగ్రవాదసంస్థ అంతర్జాతీయ జలాల్లో డ్రగ్స్ అక్రమ రవాణా చేస్తున్న పడవపై దాడి చేశామని యూఎస్ రక్షణ శాఖ కార్యదర్శి పీట్ హెగ్సేట్ ఎక్స్‌లో తెలిపారు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వెనిజులా గగనతలాన్ని మూసేసిన అనంతరం ఈ దాడి జరగటం గమనార్హం. ట్రంప్ ప్రభుత్వంపై వెనిజులాపై దాడుల నేపథ్యంలో అమెరికన్లు తీవ్రంగా విమర్శిస్తున్నారు. రక్షణశాఖ ఆదేశాల మేరకే ఈ దాడులు జరిగాయని యూఎస్ సదరన్ కమాండ్ ధృవీకరించింది. కాగా యూఎస్ జరుపుతున్న వరుస దాడులపై అంతర్జాతీయ సమాజం నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నా అమెరికా ఖాతరు చేయడంలేదు. ఇటీవల మదురోతో ఫోన్‌లో మాట్లాడానని స్వయంగా ట్రంప్ వెల్లడించారు. అయితే ఏం మాట్లాడానో చెప్పనని మీడియా ఎదుట వాపోయారు. అనంతరం వెనిజులా తీరాలకు సమీపంలో అమెరికా భారీ సైనిక వనరులను మోహరించటం వేగవంతం చేసింది. త్వరలో మిలిటరీ దాడులు జరిగే అవకాశం ఉన్నదని పలువురు హెచ్చరిస్తున్నారు. అయితే వెనిజులా మాత్రం అమెరికా చర్యలను ఖండించింది. ధీటుగా సమాధానమిస్తున్నది. అమెరికా చర్యలు తమ పభుత్వాన్ని కూల్చివేయడానికి చేస్తున్న ప్రయత్నాలను సాగనీయమని వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురో ప్రకటించారు.

--------------------

## పెరుగుతున్న చలి తీవ్రత

### పడిపోతున్న ఉష్ణోగ్రతలు

హైదరాబాద్బాద్,
**డిసెంబర్ 7,ప్రజావినికిడి,**



ఉభయ తెలుగు రాష్ట్రాల్లో క్రమంగా ఉష్ణోగ్రతలు కనిష్ట స్థాయికి చేరుకుంటున్నాయి. హైదరాబాద్‌లో రాత్రి చలి పెరుగుతోంది. ఉత్తర తెలంగాణ చలిగుప్పిట్లోకి వెళుతున్నది. అటు విశాఖ మన్యంలో కూడా చలి పెరిగింది. వాతావరణంలో చోటు చేసుకుంటున్న మార్పులతో ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పడిపోయి చలి తీవ్రత ప్రజలకు వణుకు పుట్టిస్తుంది. ఇప్పుడే చలి తీవ్రత ఇలా ఉంటే.. రాబోయే జనవరి మాసంలో ఎలా ఉండబోతుందోనని జనం బెంబేలెత్తిపోతున్నారు. గత పక్షం రోజులుగా వాతావరణంలో భారీ మార్పులు చోటు చేసుకుంటున్నాయి. మధ్యాహ్నం ఉష్ణోగత్రలు పెరిగిపోయి రాత్రి వేళల్లో చలి తీవ్రత కనిపిస్తుంది. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా గరిష్ఠ ఉష్ణోగ్రత 28.0 డిగ్రీల సెల్సియస్ కాగా కనిష్ఠ ఉష్ణోగ్రత 11.5గా నమోదైంది. ఆదిలాబాద్ రూరల్ పిప్పల్‌ధరిలో 11.1, తలమడుగులో 11.2, బేల మండలం చప్రాలలో 11.7, మావల మండలంలో 11.8, గాదిగూడలో కారికెలో 12.0, తాంసిలో 12.3, ఇంద్రవెల్లిలో 12.8 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మారుమూల గిరిజన గ్రామాలను దట్టమైన పొగమంచు కప్పేస్తుంది. ఉదయం 9గంటల వరకు బయటకు వెళ్లేందుకే ప్రజలు భయపడుతున్నారు. సాయంత్రం 5వరకే పనులను ముగించుకుని ఇళ్లలోకి వెళ్లి పోతున్నారు. రాత్రీపగలు అనే తేడా లేకుండా వెచ్చని దుస్తులను ధరిస్తున్నారు. చలి తీవ్రతకు చలి మంటలు వేసుకుంటు వెచ్చదనం పొందుతున్నారు. ఏపీలోని అల్లూరి జిల్లాలో పగటి ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. అల్లూరి జిల్లాలోని జి.మాడుగులలో 10 డిగ్రీలు, అరకులో 11 డిగ్రీలు, పాడేరులో 12 డిగ్రీలు, చింతపల్లిలో 12.5 , గూడెంకొత్తవీధి: 5.5, జి.మాడుగుల: 10డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్లు వాతావరణ శాఖ చెబుతోంది. ఉష్ణోగ్రతలు పడిపోతున్న నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా యంత్రాంగం కోరుతోంది.

--------------

## విద్యావ్యవస్థలో సమూల మార్పులకు కృషి

### ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ట్వీట్



అమరావతి,**డిసెంబర్ 7,ప్రజావినికిడి,**: విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావాలనే ధృడ సంకల్పంతో తమ ప్రభుత్వం పనిచేస్తోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ట్వీట్ పెట్టారు. విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో, అధునాతన సదుపాయాలు కల్పించి, పోషక ఆహారాన్ని, నాణ్యమైన విద్యను అందించాలని ప్రభుత్వం భావిస్తోందని పేర్కొన్నారు. ఇదే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో మంత్రి నారాలోకేష్ చేస్తున్న కృషికి అభినందనీయమని ప్రశంసించారు. తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను భాగస్వామ్యం చేసేలా నిర్వహిస్తున్న మెగా పేరెంట్, టీచర్చ్ మీటింగ్స్‌లో పాల్గొనడం ఆనందంగా ఉందని వ్యాఖ్యానించారు.

## ఏపీ అధికార భాషా సంఘం అధ్యక్షుడుగా విక్రమ్ పూల




అమరావతి, **డిసెంబర్ 7,ప్రజావినికిడి,**మండలి వెంకట కృష్ణారావు అధికార భాషా సంఘం నూతన అధ్యక్షుడిగా పి. త్రివిక్రమరావు (విక్రమ్ పూల) నియమితులయ్యారు. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన ఈ పదవిలో రెండేళ్ల పాటు కొనసాగుతారని ప్రభుత్వం తన ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. ఈ నియామకంతో పాటు అధికార భాషా సంఘం నిర్వర్తించాల్సిన కీలక బాధ్యతలను, కార్యాచరణను కూడా ప్రభుత్వం స్పష్టంగా నిర్దేశించింది. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే అధికారిక కార్యక్రమాల్లో ఆంగ్ల భాష వాడకాన్ని నియంత్రించి, తెలుగు వినియోగాన్ని ప్రోత్సహించడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించింది. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ రంగ సంస్థల్లో తెలుగు వాడకం ఏ స్థాయిలో ఉందో తనిఖీలు చేసే అధికారాన్ని సంఘానికి కల్పించింది. తనిఖీల అనంతరం సంబంధిత అధికారులకు తగిన సూచనలు ఇవ్వాలని పేర్కొంది. తెలుగు భాష వినియోగంలో సాధించిన ప్రగతిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని, అధికార భాషాభివృద్ధికి అవసరమైన సిఫార్సులతో ప్రభుత్వానికి నివేదికలు సమర్పించాలని కూడా ప్రభుత్వ ఉత్తర్వుల్లో వివరించింది.

.........

## విపరీతంగా పెరిగిన విమాన టికెట్ల ధరలు

### సొమ్ము చేసుకుంటున్న విమానయాన సంస్థలు -ధరలపై గగ్గోలు పెడుతున్న ప్రయాణికులు

న్యూఢిల్లీ, **డిసెంబర్ 7,ప్రజావినికిడి,** దేశీయ విమానయాన రంగంలో గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న గందరగోళం శుక్రవారం మరింత తీవ్రరూపం దాల్చింది. ఇండిగోకు చెందిన వందలాది విమాన సర్వీసుల రద్దు కావడంతో ఎదురైన పరిస్థితిని ఇతర విమానయాన సంస్థలు సొమ్ము చేసుకుంటున్నాయి. ప్రయాణికులను తీవ్రంగా దోచుకుంటున్నాయి. టికెట్ ధరలను భారీగా పెంచేశాయి. సాధారణ ధరల కంటే ఏకంగా 3 నుంచి 10 రెట్లు అధిక ధరలకు టికెట్లు విక్రయిస్తున్నాయి. దీంతో ప్రయాణికులు గగ్గోలు పెడుతున్నారు. అత్యవసర ప్రయాణాలు చేయాల్సిన వారికి ఇది పెనుభారంగా మారింది. ప్రధాన నగరాల మధ్య ఒక్కరోజు ప్రయాణానికి సంబంధించిన టికెట్ ధరలు ఆకాశాన్ని తాకాయి. శుక్రవారం నాటి ధరలను పరిశీలిస్తే ఢిల్లీ - బెంగళూరు విమాన టికెట్ ధర రూ. 1,02,000గా నమోదు కాగా.. చెన్నై - ఢిల్లీ మార్గంలో టికెట్ ధర రూ. 90,000కు చేరింది. అదేవిధంగా ఢిల్లీ - ముంబైకి ఒక టికెట్ ధర ఏకంగా రూ. 54,222 పలికింది. ఇతర విమానయాన సంస్థల టికెట్ల ధరలు కూడా రూ. 20 వేల నుంచి రూ. 40 వేల మధ్యలో కొనసాగుతున్నాయి. ముంబై - శ్రీనగర్ మార్గంలో సాధారణంగా రూ. 10 వేల లోపు ఉండే టికెట్ ధర, ఇప్పుడు రూ. 62,000కు పెరిగింది. రౌండ్ ట్రిప్ తీసుకుంటే దాదాపు రూ. 92 వేల వరకు ఉంటోంది.ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు ప్రయాణించాలనుకునే వారికి కూడా అధిక ధరల సెగ తగిలింది. శనివారం నాటి ప్రయాణానికి ఢిల్లీ-హైదరాబాద్ ఎయిరిండియా విమాన




టికెట్ ధర రూ. 33,000కు చేరుకుంది. సాధారణ రోజుల్లో ఈ మార్గంలో టికెట్ ధర కేవలం రూ. 5,000 నుంచి రూ. 7,000 మధ్య మాత్రమే ఉంటుంది. రాబోయే రోజుల్లో కూడా పరిస్థితి మెరుగుపడే సూచనలు కనిపించడం లేదు. డిసెంబర్ 7వ తేదీన ఢిల్లీ-చెన్నై ఎకానమీ క్లాస్‌లో కనీస టికెట్ ధర రూ. 53,000గా, ఢిల్లీ-హైదరాబాద్ కనీస ధర రూ. 25,000గా నమోదైంది. ఈ భారీ పెరుగుదల కారణంగా ప్రయాణాలు అత్యవసరం కానివారు తమ ప్రణాళికలను వాయిదా వేసుకుంటున్నారు. విమాన సర్వీసుల రద్దుపై ఇండిగో సంస్థ ప్రయాణికులకు క్షమాపణలు చెప్పింది. ఈ సంక్షోభంపై సోషల్ మీడియా వేదికగా వివరణ ఇస్తూ, "క్షమించండి... మిమ్మల్ని జాగ్రత్తగా చూసుకుంటాం" అని ప్రయాణికులకు సందేశం పంపింది. ఈ నేపథ్యంలో బాలీవుడ్ నటుడు సోనూ సూద్ స్పందిస్తూ, విమానాశ్రయాల్లోని ఇండిగో సిబ్బంది పట్ల దయతో మెలగాలని ప్రయాణికులను కోరారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'ఖాతాలో ఒక వీడియో సందేశాన్ని పోస్ట్ చేశారు. విమానం ఆలస్యమైతే కలిగే అసహనాన్ని తాను అర్థం చేసుకోగలనని, అయితే ఆ కోపాన్ని సిబ్బందిపై చూపించడం సరికాదని సోనూ సూద్ హితవు పలికారు. "దయచేసి ఇండిగో సిబ్బంది పట్ల దయగా, వినయంగా ఉండండి. విమానాల రద్దు భారాన్ని వారు కూడా మోస్తున్నారు. వారికి మనం మద్దతుగా నిలుద్దాం" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. ఇండిగో సమస్యల వల్ల తన కుటుంబ సభ్యులు కూడా ఎయిర్‌పోర్టులో దాదాపు 8 గంటల పాటు చిక్కుకుపోయారని సోనూ సూద్ వెల్లడించారు. "అక్కడ ప్రయాణికులు సిబ్బందిపై ప్రదర్శిస్తున్న కోపం, ఆగ్రహం చూసి చాలా బాధేసింది. వారిని తిడుతున్నారు, దుర్భాషలాడుతున్నారు. ఇది చాలా తప్పు" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కౌంటర్ వద్ద నిల్చున్న ఉద్యోగి విమానం రద్దుకు లేదా ఆలస్యానికి కారణం కాదని గుర్తుచేశారు. "ఆ సిబ్బంది కూడా మనలాంటి ఉద్యోగులే. వారు కూడా గంటల తరబడి తిండి, నీళ్లు లేకుండా అందరి కోపాన్ని భరిస్తున్నారు. దయచేసి ప్రశాంతంగా, చిరునవ్వుతో మాట్లాడండి. సహకరిస్తే సమస్యలు త్వరగా పరిష్కారమవుతాయి" అని సూద్ విజ్ఞప్తి చేశారు. అదే సమయంలో, "ఇండిగో, దయచేసి ఈ సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించండి. చాలా మంది ఇబ్బంది పడుతున్నారు" అంటూ సంస్థ యాజమాన్యాన్ని ఆయన కోరారు.

## పురుషుడిపై మహిళ అత్యాచారం

### మహారాష్ట్రలో విచిత్ర ఘటన

పూణె,**డిసెంబర్ 7,ప్రజావినికిడి,** మహారాష్ట్రలో ఓ విచిత్ర ఘటన వెలుగులోకి వచ్చింది. ఓ పురుషుడికి మత్తుమందు ఇచ్చి అత్యాచారానికి పాల్పడటమే కాకుండా, తనను పెళ్లి చేసుకోకుంటే రేప్ కేసు పెడతానంటూ ఓ మహిళ బెదిరించిన ఘటన పూణెలోని కోత్రుడ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు నిందితురాలిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, ముంధ్వా ప్రాంతానికి చెందిన 37 ఏళ్ల వ్యక్తికి, కోత్రుడ్‌కు చెందిన 38 ఏళ్ల మహిళతో పరిచయం ఏర్పడింది. తాను హైకోర్టులో న్యాయవాదిగా పనిచేస్తున్నానని ఆమె నమ్మబలికింది. బాధితుడిపై అతని భార్య పెట్టిన కేసులో న్యాయసహాయం చేస్తానని చెప్పి అతనికి దగ్గరైంది. ఈ క్రమంలో, అతనికి మత్తుమందు ఇచ్చి వేర్వేరు ప్రదేశాలకు తీసుకెళ్లి మూడుసార్లు అత్యాచారం చేసినట్లు బాధితుడు తన ఫిర్యాదులో ఆరోపించాడు. ఆ తర్వాత, నిందితురాలు తనను వివాహం చేసుకోవాలని బాధితుడిపై ఒత్తిడి తెచ్చింది. అతను అందుకు నిరాకరించడంతో, "నన్ను పెళ్లి చేసుకో, లేదా రూ. 2 లక్షలు ఇవ్వు. లేకపోతే నీపై అత్యాచారం కేసు పెట్టి జైలుకు పంపిస్తాను" అని బెదిరించినట్లు బాధితుడు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు.

# గోవా నైట్ క్లబ్ ప్రమాదం



**గోవా :** ప్రముఖ పర్యాటక ప్రదేశం గోవాలో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. శనివారం అర్ధరాత్రి బిర్చ్ నైట్ క్లబ్‌లో సిలిండర్ పేలింది. ఒక్కసారిగా మంటలు ఎగసిపడ్డాయి. ఈ ప్రమాదంలో మొత్తం 25 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ 25 మందిలో కొంతమంది మంటల్లో కాలిపోయి చనిపోగా.. మరికొంతమంది పొగ కారణంగా ఊపిరి ఆడక చనిపోయినట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రమాదంపై ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. హుటాహుటిన సంఘటనా స్థలానికి వెళ్లారు. క్లబ్‌లో భద్రతా నిబంధనలు పాటించకపోవడంతోనే ప్రమాదం జరిగిందని ఆయన అన్నారు. బిర్చ్ నైట్ క్లబ్‌లో చోటుచేసుకున్న అగ్ని ప్రమాదానికి సంబంధించిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆ వీడియోలో ఏముందంటే.. నైట్ క్లబ్‌లో ఓ లేడీ డ్యాన్సర్ డ్యాన్స్ చేస్తూ ఉంది. ఆమె వెనకాల కొంతమంది డ్రమ్స్ వాయిస్తూ పాటలు పాడుతూ ఉన్నారు. జనం ఆ ఆట, పాటకు మైమరచిపోయి కేకలు వేస్తూ ఉన్నారు. ఇంతలో వారి వెనకాల పైకప్పు నుంచి మంటలు మొదలయ్యాయి. సెకన్లలో ఆ ప్రాంతం మొత్తం పొగతో నిండిపోయింది. దీంతో భయపడిపోయిన డ్యాన్సర్, ఇతర వ్యక్తులు అక్కడినుంచి పరుగులు పెట్టారు. నిప్పు కణికలు పైకప్పు నుంచి కిందకు రాలుతూ ఉన్నాయి. బాధిత కుటుంబాలకు 2 లక్షలు. భారత ప్రధాని నరేంద్ర మోదీ గోవా నైట్ క్లబ్ అగ్ని ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. మృతుల కుటుంబాలకు రూ.2లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా, క్షతగాత్రులకు రూ.50వేల చొప్పున పరిహారం ప్రకటించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు ప్రధాని ఓ ప్రకటన విడుదల చేశారు.

## మైనర్‌పై అత్యాచారం కేసు
## న్యూజిలాండ్‌లో భారతీయుడికి ఏడేళ్ల జైలు




**న్యూజిలాండ్ :** భారత సంతతి ) కి చెందిన సత్వీందర్ సింగ్ అనే క్యాబ్ డ్రైవర్ ) కి ఏడేళ్లు జైలు శిక్ష పడింది. ఇతడు 2023లో ఓ మైనర్‌పై అత్యాచారానికి పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. ఆ ఆరోపణలు రుజువు కావడంతో అధికారులు జైలుశిక్ష విధించారు. అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. సత్వీందర్ సింగ్ అనే క్యాబ్ డ్రైవర్ గత 11 ఏళ్లుగా న్యూజిలాండ్‌లో ఉంటూ క్యాబ్ నడుపుతున్నాడు. 2023లో ఒక రోజు రాత్రి మైనర్ ప్రయాణికురాలు క్యాబ్‌ను బుక్ చేసుకుంది. ఈ క్రమంలో సత్వీందర్ సింగ్ జీపీఎస్‌ను ఆఫ్ చేసి.. కారును మార్గం మళ్లించాడు. అక్కడ మైనర్‌పై అత్యాచారానికి పాల్పడ్డాడు. ఆ తర్వాత బాధితురాలిని ఆమె స్నేహితుల ఇంటి దగ్గర వదిలేశాడు. సీసీ కెమరాల ఆధారంగా సత్వీందర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసుపై తాజాగా అక్కడి న్యాయస్థానం విచారణ జరిపి.. ఏడేళ్లకుపైగా జైలుశిక్ష విధించింది.

## మోదీజీ నాకు న్యాయం చేయండి
## ప్లీజ్ పాక్ మహిళ ఆవేదన



**పాక్:** మోదీజీ.. ప్లీజ్ నాకు న్యాయం చేయరూ..’ అని పాకిస్థాన్‌కు చెందిన ఓ మహిళ భారత ప్రధాని నరేంద్ర మోదీని కోరారు. భర్త తనను కరాచీలో వదిలేసి.. భారత్‌లో రహస్యంగా మరో పెళ్లికి సిద్ధమయ్యాడని ఆరోపిస్తూ.. ఈ తరుణంలో మీరే నాకు న్యాయం చేయాలని మోదీని అభ్యర్థించారు. ప్రస్తుతం ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. పాక్‌కు చెందిన నిఖితా నాగ్‌దేవ్ అనే మహిళ.. అదే దేశానికి చెందిన విక్రమ్ నాగ్‌దేవ్ అనే వ్యక్తిని 2020 జనవరి 26న హిందూ సంప్రదాయ పద్ధతిలో వివాహమాడారు. పెళ్లైన కొద్దిరోజులకే 2020 ఫిబ్రవరి 26న ఆమెను ఇండియాకు తీసుకొచ్చారు విక్రమ్. కొన్ని నెలల తర్వాత.. వీసా సమస్య సాకుతో 2020 జులై 9న ఆమెను బలవంతంగా అటారీ సరిహద్దు వద్ద వదిలేసి ఒంటరిగా పాక్‌కు పంపించారు. మళ్లీ తనను ఇండియాకు తీసుకువచ్చే ప్రయత్నం చేయలేదని నిఖిత ఆవేదన వ్యక్తం చేశారు. ఇండియాకు వస్తానని ఎంత బతిమిలాడినా నిరాకరించాడని.. తనకు జరిగిన అన్యా యాన్ని వివరిస్తూ ఓ వీడియో పోస్ట్ చేశారామె. ఈ విషయంలో తనకు న్యాయం జరగకపోతే న్యాయవ్యవస్థపై మహిళలకున్న నమ్మకం సన్నగిల్లుతుందని.. తనకు అండగా నిలవాలని అభ్యర్థిం చారు నిఖిత.’నేను నిఖితా నాగ్‌దేవ్. విక్రమ్ నాగ్‌దేవ్ భార్యను. కరాచీ నుంచి మాట్లాడుతున్నాను. నా భర్త నన్ను మోసం చేసి.. భారత్‌కు వెళ్లి అక్కడే నివాసముంటున్నాడు. ప్రస్తుతం.. మధ్యప్రదేశ్ లోని ఇందోర్ ప్రాంతంలో ఉంటూ.. ఇంకొకరిని పెళ్లి చేసుకునేందుకు సిద్ధమయ్యాడు. నా భర్తపై చర్యలు తీసుకుని అతడిని వెంటనే పాకిస్థాన్‌కు పంపండి’ అని ప్రధాని మోదీకి విజ్ఞప్తి చేశారు నిఖిత. తనకు జరిగిన అన్యాయాన్ని గురించి వివరిస్తూ.. 2025 జనవరి 27న లిఖిత పూర్వకంగా ఫిర్యాదుచేసినట్టు చెప్పుకొచ్చారు.

## బాలికపై ఇద్దరు యువకులు అత్యాచారం



**లక్నో:** ఇద్దరు వ్యక్తులు బాలికపై అత్యాచారానికి పాల్పడ్డారు. దానిని రికార్డ్ చేశారు. బాధిత కుటుంబం నుంచి రూ.5 లక్షలు డిమాండ్ చేశారు. డబ్బు ఇవ్వకపోతే ఆ వీడియోను సోషల్ మీడియాలో వైరల్ చేస్తామని బెదిరించారు. ఉత్తరప్రదేశ్‌లోని ఝాన్సీ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. గరోథా పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రాంతానికి చెందిన 13 ఏళ్ల బాలికపై ఇద్దరు యువకులు అత్యాచారానికి పాల్పడ్డాడు. దీనిని రికార్డ్ చేశారు. బాధిత బాలిక కుటుంబాన్ని రూ.5 లక్షలు డిమాండ్ చేశారు. ఆ డబ్బు ఇవ్వకపోతే ఆ వీడియోను సోషల్ మీడియాలో వైరల్ చేస్తామని వారు బెదిరించారు. కాగా, బాలిక కుటుంబం పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో డిసెంబర్ 3న కేసు నమోదు చేశారు. నిందితులైన యువకులు గరోథా ప్రాంతంలో ఉన్నట్లు పోలీసులు తెలుసుకున్నారు. శనివారం నిందితుల ఇంటిని చుట్టుముట్టారు. వారు కాల్పులు జరుపడంతో పోలీసులు ప్రతిగా కాల్పులు జరిపారు.

# సిద్ధూ మళ్లీ రాజకీయాల్లోకి అయితే ఒక కండిషన్



**న్యూఢిల్లీ:** నవజ్యోత్ సింగ్ సిద్ధూ తిరిగి యాక్టివ్ పాలిటిక్స్‌లోకి వచ్చే అవకాశాలున్నాయని ఆయన భార్య, కాంగ్రెస్ నేత నవజ్యోత్ కౌర్ సిద్ధూ సంకేతాలు ఇచ్చారు. పంజాబ్ ముఖ్యమంత్రి అభ్యర్థిగా సిద్ధూ పేరును కాంగ్రెస్ పార్టీ ప్రకటిస్తే తన భర్త తిరిగి క్రియాశీలక రాజకీయాల్లోకి వస్తారని తెలిపారు. సిద్ధూ ప్రస్తుతం జీవనోపాధికి అవసరమైనంత సంపాదించుకుంటున్నారని, అవకాశం ఇస్తే రాష్ట్రానికి సేవలందించేందుకు రాజకీయాల్లోకి తిరిగి వస్తారని చెప్పారు. పంజాబ్ కాంగ్రెస్‌లో అంతర్గత పోరును నవజ్యోత్ కౌర్ ప్రస్తావిస్తూ, ఐదుగురు నేతలు ఇప్పటికే ముఖ్యమంత్రి పదవిని ఆశిస్తున్నందున వారు సిద్ధూకు అవకాశం ఇవ్వకుండా అడ్డుకోవచ్చన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఆ నేతలు సిద్ధూను ప్రమోట్ చేస్తారని తాను అనుకోవడం లేదన్నారు. ఈ విషయాన్ని పార్టీ అధిష్ఠానం అర్థం చేసుకుంటే అది వేరే విషయమని అన్నారు. సిద్ధూను డబ్బు ప్రభావితం చేయలేదని, పార్టీలకు ఇచ్చేందుకు తమ వద్ద డబ్బులు కూడా లేవని, ఇందుకు బదులుగా మంచి ఫలితాలు సాధించి పంజాబ్‌ను గోల్డెన్ స్టేట్‌గా మార్చగలమని కౌర్ ధీమా వ్యక్తం చేశారు. ‘ఎవరైనా రూ.500 కోట్ల సూట్‌కేసు ఇస్తే ముఖ్యమంత్రి కావచ్చు. కానీ మా విధానం అది కాదు’ అని అన్నారు. యాక్టివ్ పాలిటిక్స్‌కు సిద్ధూ దూరంగా ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ, ప్రియాంక గాంధీ వాద్రాతో సిద్ధూకు సన్నిహిత సంబంధాలున్నాయని, కొద్ది నెలలుగా ఆయన పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారని, 2024 ఎన్నికల్లోనూ ప్రచారం చేయలేదని చెప్పారు. కాగా, రాజకీయాలకు దూరంగా ఉంటున్నప్పటికీ సిద్ధూ తిరిగి ఐపీఎల్ క్రికెట్ కామెంటరేటర్‌గా వ్యవహరిస్తూ, ‘నవజ్యోత్ సిద్ధూ అఫీషియల్’ అనే యూట్యూబ్ ఛానెల్‌ను ప్రారంభించారు. అందు లో తన జీవిత అనుభవాలను, క్రికెట్ ఇన్సైట్స్, మోటివేషనల్ టాక్స్, లైఫ్‌స్టైల్ కంటెంట్‌ను అందిస్తున్నారు. ప్రజాసంక్షేమం కోసమే రాజకీయాలని, అది వ్యాపారం కాదని, తన రాజకీయ భవిష్యత్తును కాలానికే వదిలిపెట్టానని సిద్ధూ చెబుతున్నారు. పంజాబ్ అసెంబ్లీ తదుపరి ఎన్నికలు 2027లో జరుగనున్నాయి. కాగా, నవజ్యోత్ కౌర్ తాజా ప్రకటనతో సిద్ధూ తిరిగి రాజకీయయాల్లో వచ్చే అవకాశాలు బలంగా ఉన్నాయనే ఊహాగానాలకు తావిస్తోంది.

# విమాన సర్వీసుల రద్దుపై ఇండిగో కీలక ప్రకటన




**ఢిల్లీ:** గత వారం రోజుల వ్యవధిలో ప్రతిరోజు ఇండిగో వందలాది విమాన సర్వీసులను రద్దు చేసింది. దీనిపై సమీక్షించేందుకు అత్యున్నత స్థాయి సంక్షోభ నిర్వహణ బృందాన్ని (సీఎంజీ) ఇండిగో కంపెనీ డైరెక్టర్ల బోర్డు ఏర్పాటు చేసింది. తమ విమాన సర్వీసుల రద్దు వ్యవహారం మొదలైన మొదటిరోజే కంపెనీ బోర్డు అత్యవసర సమావేశాన్ని నిర్వహించి ఈ నిర్ణయాన్ని తీసుకున్నామని ఇండిగో అధికార ప్రతినిధి ఆదివారం వెల్లడించారు. విమాన సర్వీసుల రద్దుకు దారితీసిన కారణాలు, ఇంకెంత కాలం ఈ సంక్షోభం కొనసాగొచ్చనే పూర్తి వివరాలను ‘అత్యవసర సమావేశం’ కంటే ముందే కంపెనీ బోర్డుకు ఇండిగో యాజమాన్యం తెలియజేసిందన్నారు. ఇండిగో సీఎంజీలో సభ్యులు వీరే కొత్తగా ఏర్పాటు చేసిన అత్యున్నత స్థాయి సంక్షోభ నిర్వహణ బృందం (సీఎంజీ)లో ఇండిగో ఛైర్మన్ విక్రమ్ సింగ్ మెహతా, కంపెనీ బోర్డ్ డైరెక్టర్లు గ్రెగ్ సారెట్స్కీ, మైక్ విటేకర్, అమితాబ్ కాంత్, సీఈఓ పీటర్ ఎల్బర్స్ ఉన్నారని ఇండిగో అధికార ప్రతినిధి తెలిపారు. విమాన సర్వీసుల రద్దు అంశంపై సమీక్షించి, పరిస్థితిని పర్యవేక్షించేందుకు సీఎంజీ ప్రతిరోజూ సమావేశమవుతోందన్నారు. ఇండిగో విమాన సర్వీసులను తిరిగి సాధారణ స్థితికి తెచ్చేందుకు అన్ని రకాల చర్యలను చేపడుతున్నారని చెప్పారు. ఈక్రమంలో సీఎంజీలోని సభ్యులు చాలామందితో ఫోన్‌లో మాట్లాడుతున్నారని, సీఎంజీలో సభ్యులుగా లేని డైరెక్టర్లతోనూ సంప్రదింపులు జరుపుతున్నారని ఇండిగో అధికార ప్రతినిధి పేర్కొన్నారు. కస్టమర్లకు కలుగుతున్న అసౌకర్యాన్ని వీలైనంత త్వరగా దూరం చేసేందుకు, విమాన సర్వీసుల రద్దును ఆపేందుకే ఈ ప్రయత్నాలన్నీ జరుగుతున్నాయని తెలిపారు. ఇండిగో విమాన టికెట్లు రద్దయిన కస్టమర్లకు సకాలంలో రీఫండ్స్ అందించడంతో పాటు టికెట్లను క్యాన్సల్ చేసుకున్న వారికి రాయితీలను ఇస్తున్నట్లు చెప్పారు. అవసరాన్ని బట్టి ప్రయాణాన్ని రీషెడ్యూల్ చేసుకునే అవకాశాన్ని కూడా తమ కస్టమర్లకు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. డీజీసీఏ నోటీసులు – ఇండిగో వివరణ వరుసగా ఆరో రోజు (ఆదివారం) ఇండిగో ప్రతిరోజు దాదాపు 2,300 విమాన సర్వీసులు నడుపుతుం టుంది. అయితే శుక్రవారం రోజు 1600, శనివారం రోజు 800 విమాన సర్వీసులను క్యాన్సల్ చేసింది. దీనిపై 24 గంటల్లోగా వివరణ ఇవ్వాలంటూ శనివారం రోజు ఇండిగో సీఈఓ పీటర్ ఎల్బర్స్, అకౌంటబుల్ మేనేజర్ పోర్క్వెరస్‌లకు పౌర విమానయాన డైరెక్టర్ జనరల్ (డీజీసీఏ) నోటీసులు పంపారు. విమాన సర్వీసుల ప్లానింగ్, పర్యవేక్షణ, వనరుల నిర్వహణలో లోపాల వల్లే ఇలా జరుగుతోందని డీజీసీఏ అభిప్రాయపడింది. తాము నిర్దేశించిన ఫ్లైట్ డ్యూటీ టైమ్ లిమిటేషన్స్ (ఎఫ్‌డీటీఎల్)ను పాటించే దిశగా ఇండిగో తగినన్ని ఏర్పాట్లు చేసుకోనందు వల్లే ఇలా జరుగుతోందని పేర్కొంది. ఈనేపథ్యంలోశనివార ం రోజు ఇండిగో సీఈఓ పీటర్ ఎల్బర్స్, డీజీసీఏ చీఫ్ ఫైజ్ అహ్మద్ కిద్వాయ్‌లతో పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు సమీక్షించారు. తాము నిర్దేశించిన గడువులోగా ఎఫ్‌డీటీఎల్ ప్రమా ణాలను పాటించేందుకు సిద్ధంగా ఇండిగో ఉండాలని కె.రామ్మోహన్ నాయుడు నిర్దేశించారు. అనంతరం ఈ అంశంపై ఇండిగో ఓ ప్రకటన విడుదల చేసింది. నెట్‌వర్క్, సిస్టమ్, రోస్టర్ల రీబూట్ ప్రక్రియ కారణంగానే విమాన సర్వీసులను రద్దు చేయాల్సి వచ్చిందని తెలిపింది. శనివారం రోజు తాము అత్యధికంగా 1,500 విమాన సర్వీసులను నడిపామని గుర్తుచేసింది. విమానాల రద్దుతో ప్రయాణికుల అవస్థలుఅకస్మా త్తుగా ఇండిగో విమాన సర్వీసులు రద్దు అవుతుండటంతో ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. వారు తమ గమ్యస్థానాలకు సకాలంలో చేరుకోలేక అవస్థలు పడుతున్నారు. కొందరైతే వ్యయప్రయాసలకోర్చి రైళ్లు, ప్రైవేటు వాహనాల్లో సుదూర గమ్యస్థానాలకు బయలుదేరుతున్నారు. ఒక విమాన సర్వీసును అకస్మాత్తుగా రద్దు చేసినప్పుడు, మరొక విమాన సర్వీసును బుక్ చేసుకునే అవకాశాన్ని తమకు వెంటనే కల్పిం చాలని ప్రయాణకులు కోరుతున్నారు. విమాన సర్వీసును రద్దు చేసి చేతులు దులుపుకుంటే ఎలా అని వారు ప్రశ్నిస్తున్నారు.

# మమత ఓటమే లక్ష్యంగా కొత్త పార్టీ టీఎంసీ రెబల్ ఎమ్మెల్యే హెచ్చరిక



కోల్‌కతా: పశ్చిమబెంగాల్‌లోని ముర్షిదాబాద్‌లో బాబ్రీ మసీదు తరహాలో మసీదు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన టీఎంసీ సస్పెండెడ్ ఎమ్మెల్యే హుమయూన్ కబీర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వచ్చేఏడాది ఎన్నికల్లో నాలుగోసారి ముఖ్యమంత్రిగా అధికారంలోకి రాకుండా చేస్తామని హెచ్చరించారు. తృణమూల్ ముస్లిం ఓటు బ్యాంకు ముగిసిపోతుందని అన్నారు. ‘పిక్చర్ అభి బాకీ హై’ అంటూ కామెంట్స్ చేశారుడిసెంబర్ 22న కొత్త పార్టీబెల్డాంగలో ప్రతిపాదిత బాబ్రీ మసీదుకు కబీర్ శనివారంనాడు శంకుస్థాపన చేశారు. ఆయన నుంచి బాబ్రీ మసీదు ప్రకటన వెలువడగానే పార్టీ నుంచి కబీర్‌ను సస్పెండ్ చేస్తున్నట్టు టీఎంసీ ప్రకటించింది. కాగా, డిసెంబర్ 22న కొత్త పార్టీని ఏర్పాటు చేయనున్నట్టు కబీర్ తాజాగా ప్రకటించారు. హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఏఐఎంఐఎం పార్టీతో పొత్తుకు ప్రయత్నిస్తామని చెప్పారువచ్చే ఏడాది జరుగనున్న బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 294 స్థానాలకు గాను 135 చోట్ల తమ అభ్యర్థులను నిలబెడతామని కబీర్ తెలిపారు. రాష్ట్ర రాజకీయాల్లో తమ పార్టీ ‘గేమ్ ఛేంజర్’ కానుందని చెప్పారు. ముస్లింల కోసం తమ పార్టీ పనిచేస్తుందని, ఐఎంఐఎంతో కలిసి ఎన్నికల్లో పోటీ చేస్తామని, ఆ పార్టీతో టచ్‌లో ఉన్నామని తెలిపారు. కబాబ్రీ మసీదు తరహాలో మసీదు నిర్మాణంపై మాట్లాడుతూ, దేశంలోని పలు పారిశ్రామిక సంస్థలు తనకు సాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఇండియాలోని ముస్లింల వద్ద చాలా నిధులున్నాయని, బాబ్రీ నిర్మాణానికి వారు సాయం అందించనున్నారని చెప్పారు. మసీదు నిర్మాణం మత ఉద్రిక్తతలను పెంచే ప్రయత్నంగా బీజేపీ విమర్శిస్తుండగా, తాము సెక్యులర్ సిద్ధాంతాలను విశ్వసిస్తామని కబీర్ తెలిపారు. శనివారంనాడు నిర్వహించిన కబీర్ ఫౌండేషన్ ‘బాబ్రీ మసీదు’ ఈవెంట్‌కు 8 లక్షల మంది హాజరైనట్టు ఆయన చెప్పారు. ఇటుకలు, నగదు రూపంలో విరాళాలు వెల్లువెత్తుతున్నట్టు వెల్లడించారు. కాగా, పశ్చిమబెంగాల్‌లో మమతా బెనర్జీ టీఎంసీకి ముస్లింలు ప్రధాన ఓటు బ్యాంకుగా ఉన్నారు.

# హైదరాబాద్ లో బాబ్రీ మెమోరియల్ ప్రకటించిన తెహ్రీక్ ముస్లిం షబ్బాన్



**న్యూఢిల్లీ:** పశ్చిమబెంగాల్‌లో బాబ్రీ మసీదు తరహాలో కట్టడం నిర్మిస్తామని తృణమూల్ కాంగ్రెస్ సస్పెండెడ్ ఎమ్మెల్యే హుమయూన్ కబీర్ ఇటీవల ప్రకటించిన క్రమంలో అన్ని సౌకర్యాలతో గ్రేటర్ హైదరాబాద్‌లో బాబ్రీ స్మారకం నిర్మిస్తామని హైదరాబాద్‌కు చెందిన ముస్లిం సంస్థ ఒకటి ప్రకటించింది. బాబ్రీ మసీదు కూల్చివేత జరిగి 33 ఏళ్లయిన సందర్భంగా ఈనెల 6న జరిగిన బహిరంగ సమావేశంలో తెహ్రీక్ ముస్లిం షబ్బాన్ అధ్యక్షుడు ముస్తాఖ్ మాలిక్ తాజా ప్రకటన చేశారు. బాబ్రీ యానివర్శిరీతో పాటు రొటీన్ పబ్లిక్ మీటింగ్‌లో గ్రేటర్ హైదరాబాద్‌లో బాబ్రీ మసీదు మెమోరియల్ నిర్మించాలనే నిర్ణయం తీసుకున్నట్టు ఆయన చెప్పారు. ఈ మెమోరియల్‌లో కొన్ని సంక్షేమ సంస్థలను కూడా ఏర్పాటు చేస్తామన్నారు. ఏ విధంగా దీన్ని నిర్మిస్తాం, ఎప్పుడు నిర్మిస్తాం అనే వివరాలను త్వరలోనే ప్రకటిస్తామని చెప్పారు. రాముడి పుట్టిన జన్మస్థలంలో మసీదు కట్టడంపై చిరకాలంగా వివాదం కొనసాగడంతో బాబ్రీ మసీదును 1992లో కరసేవకులు కూల్చేశారు. రామమందిర నిర్మాణానికి 2019లో సుప్రీంకోర్టు మార్గం సుగమం చేయడంతో అయోధ్యలో భవ్య రామమందిర నిర్మాణం జరిగింది. ప్రధాని నరేంద్ర మోదీ దీనిని ప్రారంభించడంతో పాటు ఇటీవల ధ్వజారోహణ నిర్వహించారు. బాబర్ పేరుతో కట్టడాలను వ్యతిరేకిస్తాంకాగా, సస్పెండెడ్ టీఎంసీ ఎమ్మెల్యే హుమయూన్ కబీర్ శనివారంనాడు ముర్షిదాబాద్‌లో బాబ్రీ మసీదు తరహాలో కట్టడం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అదేరోజు హైదరాబాద్‌లో బాబ్రీ మెమోరియల్ ప్రకటన వెలువడటం ఆసక్తికరం. బెంగాల్‌లో బాబ్రీ మసీదు శంకుస్థాపన వ్యవహారంపై బీజేపీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది. పశ్చిమబెంగాల్ ప్రభుత్వం పోలరైజేషన్‌కు పాల్పడుతోందని, బాబర్ పేరుతో ఎలాంటి కట్టడాన్నయినా భారత్ వ్యతిరేకిస్తుందని అన్నారు. అయితే బీజేపీ వాదనను హుమయూన్ కబీర్ తోసిపుచ్చారు. మసీదు నిర్మాణం తన హక్కు అని, తాము రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఏమీ చేయడం లేదని చెప్పారు. ఎవరైనా మందిరం, చర్చి నిర్మించుకోవచ్చని, తాను మసీదు నిర్మిస్తున్నానని చెప్పారు. రూ.300 కోట్ల అంచనా వ్యయంతో ఈ నిర్మాణం చేపడతామని, గెస్ట్ హౌస్, మీటింగ్ హాల్ ఏర్పాటు చేస్తామని చెప్పారు.

# మూడేళ్లుగా కరెంటు బిల్లు కట్టని తేజ్ ప్రతాప్ యాదవ్



**బీహార్:** అసెంబ్లీ ఎన్నికల లో ఓటమి, కుటుంబ కలహాల నేపథ్యంలో ఆర్జేడీ అధినేత లాలూప్రసాద్ యాదవ్ కుమారుడు తేజ్ ప్రతాప్ యాదవ్ పేరు ప్రముఖంగా వినిపించింది. తాజాగా ఆయనకు సంబంధించిన మరో విషయం వెలుగులోకి వచ్చింది. తేజ్ ప్రతాప్‌కు చెందిన ఓ ప్రైవేట్ ఇంటికి సంబంధించిన కరెంటు బిల్లు గత మూడేళ్లుగా పెండింగ్‌లో ఉంది. దాంతో ఆ మొత్తం రూ.3.6 లక్షలు దాటిందని మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ప్రస్తుతం తేజ్‌ప్రతాప్ ప్రభుత్వ నివాసంలో ఉంటున్నారు. అయితే పట్నాలో ఆయనకు చెందిన ఓ ప్రైవేటు ఇంటికి చివరిసారిగా 2022 జూలైలో కరెంటు బిల్లు చెల్లించారు. గత మూడేళ్లుగా దీనికి సంబంధించిన బకాయిలు పేరుకుపోయాయి. జరిమానాలతో కలిపి ఇప్పుడా మొత్తం కరెంటు బిల్లు రూ.3.61 లక్షలకు చేరింది. ఇక తేజ్‌ప్రతాప్ పేరు మీద మరో కరెంట్ కనెక్షన్ ఉన్నట్లు విద్యుత్తు శాఖ డేటా వెల్లడిస్తోంది. దీనికి సంబంధించిన బకాయిలు కూడా జరిమానాలతో కలిపి రూ.3,24,974 చెల్లించాల్సి ఉందని విద్యుత్ అధికారులు తెలిపారు. ఈ వ్యవహారం రాష్ట్రంలో రాజకీయ దుమారం రేపుతోంది. బకాయిలు పేరుకుపోకుండా ఉండేందుకు బీహార్ ప్రభుత్వం ప్రీపెయిడ్ మీటర్లను ఏర్పాటు చేసింది. అయినప్పటికీ తేజ్ ప్రతాప్ తన నివాసానికి పోస్ట్‌పెయిడ్ మీటర్‌నే కొనసాగిస్తున్నారు. నిబంధనల ప్రకారం రూ.25 వేల కంటే ఎక్కువ బిల్లు ఉంటే ఏ పోస్టుపెయిడ్ కనెక్షన్‌ను అయినా డీయాక్టివ్ చేయాలి. అయితే తేజ్‌ప్రతాప్ ఇంటి విద్యుత్ బిల్లు బకాయిలు రూ.3 లక్షలు దాటినా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఇప్పుడీ వ్యవహారం కాస్త చర్చనీయాంశంగా మారింది.

# కోహ్లీ మరో ఘనత ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డుల్లో నంబర్ 2



వన్డే ఫార్మాట్లో రెచ్చిపోయి ఆడుతున్న విరాట్ కోహ్లీ ) మరో ఘనత సాధించాడు. దక్షిణాఫ్రికాపై రెండు వన్డేల్లో శతకాలతో చెలరేగిన విరాట్.. వైజాగ్‌లో అర్ధ శతకంతో మెరిసి 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' () అవార్డుకు ఎంపికకయ్యాడు. 50 ఓవర్ల ఫార్మాట్‌లో విరాట్ ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా నిలవడం ఇది పన్నెండోసారి. దాంతో.. వన్డేల్లో అత్యధిక పర్యాయాలు ఈ అవార్డు గెలుచుకున్న రెండో క్రికెటర్‌గా చరిత్రకెక్కాడు విరాట్. 11 పర్యాయాలు ఈ అవార్డు అందుకున్న శ్రీలంక దిగ్గజం సనత్ జయసూర్య (ను కోహ్లీ అధిగమించాడు. ఫార్మాట్ ఏదైనా సరే క్రీజులో ఉంటే పరుగుల వరదే అన్నట్టుగా ఆడే విరాట్ కోహ్లీ.. ప్రస్తుతం వన్డేల్లో మాత్రమే కొనసాగుతున్నాడు. తనకు ఎంతో అచ్చొచ్చిన ఈ ఫార్మాట్‌లో రికార్డు సెంచరీలు బాదిన కోహ్లీ.. ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ విజయాలతోనూ రికార్డు నెలకొల్పాడు. దక్షిణాఫ్రికాతో మూడు వన్డేల సిరీస్‌లో 302 రన్స్‌తో 12వసారి ఈ అవార్డు పట్టేశాడీ మాజీ కెప్టెన్. అయితే.. వన్డేల్లో అత్యధిక పర్యాయాలు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌లు గెలుపొందిన రికార్డు సచిన్ టెండూల్కర్ () పేరిట ఉంది. క్రికెట్ గాడ్‌గా కోట్లాది మంది గుండెల్లో కొలువైన సచిన్ తన కెరీర్లో 15 సార్లు ఈ అవార్డును అందుకున్నాడు. ప్రస్తుతం భీకర ఫామ్‌లో ఉన్న కోహ్లీ.. మరో నాలుగైదు సిరీస్‌లు ఆడితే మాస్టర్ బ్లాస్టర్ రికార్డు బ్రేక్ చేయడం ఖాయం. ఇప్పటికే వన్డే సెంచరీల్లో సచిన్‌ను దాటేసిన కోహ్లీ.. రాంచీలో 52వ వన్డే శతకంతో అంతర్జాతీయ క్రికెట్ ఒక ఫార్మాట్లలో అత్యధిక సెంచరీల వీరుడిగా అవతరించాడు. అయితే.. ఇప్పటికైతే వచ్చే వరల్డ్ కప్ 027)లో ఆడడమే లక్ష్యంగా పెట్టుకున్నాడు విరాట్.

# గోల్డ్ ఈటీఎఫ్‌ల్లోకి పెట్టుబడుల వరద



**లక్ష కోట్ల రూపాయలకు చేరిన ఆస్తులు**

గోల్డ్ ఈటీఎఫ్‌ల్లో పెట్టుబడులు వరదలా వస్తున్నాయి. ధరలు ఆకాశమే హద్దుగా దూసుకుపోతున్నప్పటికీ పెట్టుబడిదారులు మాత్రం వెనుకంజ వేయడం లేదు. ప్రస్తుతం గోల్డ్ ఈటీఎఫ్ ఆస్తుల విలువ లక్ష కోట్ల రూపాయల మార్క్‌ను అధిగమించిందని జెరోధా ఫండ్ హౌజ్ తన నివేదికలో వెల్లడించింది. గోల్డ్ ఈటీఎఫ్‌లు పారదర్శకంగా ఉండటం, పన్ను సమర్థవంతమైన పెట్టుబడులుగా ఉండటంతో ఎగబడి ఇన్వెస్ట్ చేస్తున్నారని పేర్కొంది.

**ఈ కీలక మైలురాయికి చేరుకోవడం ఇదే తొలిసారి కావడం విశేషం.** అక్టోబర్ 2004 నుంచి ఈ ఏడాది అక్టోబర్ వరకు గోల్డ్ ఈటీఎఫ్‌ల ఏయూఎం రెండింతలు పెరిగినట్టు వెల్లడించింది. ఒక 2025లోనే గోల్డ్ ఈటీఎఫ్‌ల్లోకి రూ.27,500 కోట్ల మేర పెట్టుబడులు వచ్చాయని తెలిపింది. గడిచిన ఐదేండ్లలో వచ్చి పెట్టుబడులు ఒక 2025లో ఇన్వెస్ట్ చేయడం విశేషం. రికార్డు స్థాయిలో పెట్టుబడులు పెట్టడం, ధరలు ఆకాశాన్ని అంటుతుండటం, ఈటీఎఫ్‌లపై నమ్మకం పెరగడంతో వంటి కారణాలతో పెట్టుబడిదారుల ఆసక్తి పెరుగుతున్నదని పేర్కొంది. ధరలు పెరగడంతోపాటు డిజిటల్ ఇన్వెస్ట్‌మెంట్లపై నమ్మకం పెరుగుతుండటం ఇందుకు కారణమని విశ్లేషించింది.

**భారీగా పుంజుకున్న ఇన్వెస్టర్లు**

భౌతిక బంగారంతో పోలిస్తే గోల్డ్ ఈటీఎఫ్‌లపై దీర్ఘకాల మూలధన లాభాలపై పన్ను 12.5 శాతంగా వసూ లు చేస్తుండటంతో కూడా పెట్టుబడులు పుంజుకోవడానికి ప్రధాన కారణమని తెలిపింది. దీంతో గోల్డ్ ఈటీఎఫ్‌ల్లో పెట్టుబడులు పెట్టేవారు రాకెట్ వేగంతో దూసుకు పోతున్నారు. అక్టోబర్ 2020లో 7.83 లక్షల మంది ఇన్వెస్ట్ చేయగా. .అదే ఈ ఏడాది అక్టోబర్ నాటికి 95 లక్షలకు చేరుకున్నారు. గోల్డ్ ఈటీఎఫ్‌లు 83 టన్నుల గోల్డ్‌ను కలిగివున్నాయి. పసిడి ఈటీఎఫ్‌ల తోపాటు వెండి ఈటీఎఫ్‌లకు ఇప్పుడిప్పుడే ఆదరణ పెరుగుతున్నది.

**1.30 లక్షల దిగువకు పుత్తడి**

బంగారం ధరలు తగ్గుముఖం పట్టాయి. గత నాలుగు రోజులుగా పెరుగుతూ వచ్చిన పుత్తడి శనివారం కాస్త శాంతించింది. హైదరాబాద్ బులియన్ మార్కెట్లో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల గోల్డ్ ధర రూ.540 తగ్గి రూ.1,30,150కి పడిపోయింది. అంతకుముందు ఇది రూ.1,30, 690గా ఉన్నది. అలాగే 99.5 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం ధర రూ.500 తగ్గి రూ.1,19,300గా నమోదైంది. అలాగే కిలో వెండి రూ.1,95,900 వద్ద స్థిరంగా ఉన్నది.

# చివరి వన్డేలో శతకం తర్వాత జైస్వాల్ సంచలన నిర్ణయం



విశాఖ వేదికగా సౌతాఫ్రికాతో జరిగిన మూడో వన్డేలో 9 వికెట్ల తేడాతో భారత్ ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్ లో యంగ్ ప్లేయర్ యశస్వి జైస్వాల్ సూపర్ సెంచరీ(116) చేసిన సంగతి తెలిసిందే. ఓపెనర్ గా వచ్చి.. స్టార్ ప్లేయర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలతో చక్కటి భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. ఈ మ్యాచ్ విజయంతో భారత్ 2-1తో వన్డే సిరీస్ ను కైవసంచేసుకుంది. ఇది ఇలా ఉంటే సూపర్ సెంచరీ తర్వాత జైస్వాల్ ఓ కీలక నిర్ణయం తీసుకున్నాడు. తన దేశవాళీ జట్టు ముంబై తరఫున సయ్యద్ ముస్తాక్ అలీ టోర్నీ 2025లో ఆడాలని జైస్వాల్ నిర్ణయించుకున్నాడు. ఈ విషయాన్ని ముంబై క్రికెట్ అసోసియేషన్ సీనియర్ అధికారి ఒకరు ధృవీకరించారు. జైస్వాల్ లో చివరిగా 2023-24 ఎడిషన్‌లో కనిపించాడు. ఈ టోర్నీలో అతడికి మంచి రికార్డు ఉంది. 26 ఇన్నింగ్స్‌ల్లో 136.42 స్ట్రైక్‌రేట్‌తో 648 పరుగులు చేశాడు. ఇందులో మూడు హాఫ్ సెంచరీలు ఉండటం గమన్వారం. డిసెంబర్9 నుంచి సౌతాఫ్రికాతో జరిగే టీ20 సిరీస్ కోసం ఎంపిక చేసిన భారత జట్టులో జైస్వాల్‌కు చోటు దక్కలేదు. జైస్వాల్‌కు గత కొంతకాలంగా అంతర్జాతీయ టీ20 మ్యాచుల్లో అవకాశాలు రావడం లేదు. అభిషేక్ శర్మ విధ్వంసకర ప్రదర్శనలతో జైస్వాల్ స్థానాన్ని ఆక్రమించాడని క్రీడా నిపుణులు చెబుతున్నారు. ఇదిలా ఉంటే టీమిండియా వెటరన్ స్టార్ రోహిత్ శర్మకూడా సయ్యద్ ముస్తాక్ అలీ టీ20 టోర్నీలో ఆడతాడని ప్రచారం జరుగుతుంది. టెస్ట్, టీ20 ఫార్మాట్లకు రిటైర్మెంట్ ప్రకటించిన రోహిత్ ఈ ఈ టోర్నీ ఆడేందుకు సుముఖత వ్యక్తం చేశాడని సమాచారం. రోహిత్ కానీ జైస్వాల్ కానీ ముంబై జట్టుకు ఎప్పుడు అందుబాటులోకి వస్తారనే దానిపై మాత్రం అధికారిక సమాచారం లేదు. 2025లో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలో ఉన్న ముంబై ఇప్పటివరకు ఆడిన 6 మ్యాచ్‌ల్లో 5 విజయాలు సాధించి గ్రూప్-ఏలో టాపర్‌గా కొనసాగుతుంది. ముంబై తమ చివరి గ్రూప్ మ్యాచ్‌ను డిసెంబర్ 8న ఒడిషాతో ఆడనుంది.

# జీరో బ్యాలెన్స్ బ్యాంక్ ఖాతాలు ఉన్నవారికి ఆర్‌బీఐ శుభవార్త అదేంటో తెలిస్తే ఎగిరి గంతులేస్తారు



సాధారణ కస్టమర్లకు ఉపశమనం కలిగించేలా బేసిక్ సేవింగ్స్ బ్యాంక్ డిపాజిట్ ఖాతాలో రిజర్వ్ బ్యాంక్ () గణనీయమైన మార్పులు చేసింది. ఈ మార్పులలో అపరిమిత నెలవారీ డిపాజిట్లు, ఎటువంటి పునరుద్ధరణ రుసుము లేకుండా ఉచిత ఏటీఎం లేదా డెబిట్ కార్డ్ వినియోగం, సంవత్సరానికి కనీసం 25 పేజీల ఉచిత చెక్‌బుక్, ఇంటర్నెట్, మొబైల్ బ్యాంకింగ్, పాస్‌బుక్ లేదా నెలవారీ స్టేట్‌మెంట్ ఉన్నాయి. ఈ బేసిక్ సేవింగ్స్ బ్యాంకు డిపాజిట్ మార్పులను అమలు చేయడానికి రిజర్వ్ బ్యాంక్ బ్యాంకులకు ఏడు రోజుల సమయం ఇచ్చింది. ఇప్పుడు ఉచిత ఉపసంహరణకు పరిమితి ఎంత ఉంటుంది బ్యాంకులు నెలకు కనీసం నాలుగు ఉచిత ఉపసంహరణలను అనుమతించాల్సి ఉంటుంది. వాటిలో వారి హోమ్ బ్రాంచ్ ఏటీఎంలు, ఇతర బ్యాంకుల లావాదేవీలు కూడా ఉంటాయి. ఈ కొత్త నియమం ప్రకారం.. వంటి డిజిటల్ చెల్లింపు లావాదేవీలు ఉపసంహరణలుగా పరిగణించరు. అంటే ఈ డిజిటల్ లావాదేవీలకు వినియోగదారులకు విడిగా ఛార్జీ విధించరు. ఇప్పటికే ఖాతాదారులు కొత్తగా ప్రవేశపెట్టిన ఫీచర్ల కోసం అభ్యర్థించవచ్చు. అయితే సాధారణ పొదుపు ఖాతాదారులు తమ ఖాతాను ఖాతాగా మార్చుకోవచ్చు. వారికి ఇప్పటికే మరే ఇతర బ్యాంకులో ఖాతా లేకపోతే మార్చుకునేందుకు అవకాశం ఉంటుంది. ఈ కొత్త మార్పులు ఏప్రిల్ 1, 2026 నుండి అమల్లోకి రానున్నట్లు తెలుస్తోంది. అయితే బ్యాంకులు వారి అభీష్టానుసారం వాటిని ముందుగానే స్వీకరించవచ్చు. ఆర్బీఐ తన బాధ్యతాయుతమైన వ్యాపార ప్రవర్తనా మార్గాలు, కొత్త మార్గదర్శకాలను జారీ చేసింది. ఇది బ్యాంకులు అందించే బేసిక్ సేవింగ్స్ బ్యాంక్ డిపాజిట్ ) ఖాతాల ఫ్రేమ్‌వర్క్‌ను అధికారికంగా మారుస్తుంది. నెలకు కనీసం నాలుగు సార్లు డబ్బు విత్‌డ్రా చేయడానికి ఎటువంటి ఛార్జీ ఉండదు. వ్యాపారంవంటి డిజిటల్ చెల్లింపులు నాలుగు సమయ పరిమితిలో లెక్కించరు. అంటే స్వైప్ చేసినా ఇతర లావాదేవీలకు ఎటువంటి ఛార్జీలు విధించరు. మీరు సంవత్సరానికి కనీసం 25 పేజీల చెక్ బుక్ సౌకర్యం, ఉచిత ఇంటర్నెట్, మొబైల్ బ్యాంకింగ్, ఉచిత పాస్‌బుక్ లేదా నెలవారీ స్టేట్‌మెంట్ కూడా పొందుతారు. ఏటీఎం, డెబిట్ కార్డులు ఎటువంటి వార్షిక రుసుము లేకుండా అందిస్తాయి బ్యాంకులు. మార్పు ఉద్దేశ్యం ఏమిటి? ఈ మార్పులను అమలు చేయడం ఉద్దేశ్యం %దీూదీణ% ఖాతాలకు ప్రాముఖ్యతను పెంచడం, వాటి ప్రయోజనాలను అర్థం చేసుకోవడం. ఈ కొత్త నియమాలు స్థానిక ప్రాంత బ్యాంకులు, గ్రామీణ సహకార బ్యాంకులు, పట్టణ సహకార బ్యాంకులు, చిన్న ఆర్థిక బ్యాంకులు, చెల్లింపు బ్యాంకులు, వాణిజ్య బ్యాంకులతో సహా అన్ని బ్యాంకులకు వర్తిస్తాయి.

# ఒక పరుగు తేడాచరిత్రను మార్చేసిన విజయాలు





భారత్, సౌతాఫ్రికా మధ్య జరిగే వన్డే మ్యాచ్‌లు ఎప్పుడూ హై-ఇంటెన్సిటీ, ఉత్కంఠభరితంగా సాగుతుంటాయి. రెండు జట్ల బలమైన బ్యాటింగ్, అద్భుతమైన బౌలింగ్ కారణంగా అనేక సార్లు మ్యాచ్ ఫలితం చివరి బంతి వరకు తేలకుండా, చాలా తక్కువ పరుగుల తేడాతో తేలింది. కేవలం 1 నుంచి 5 పరుగుల తేడాతో చరిత్ర సృష్టించిన ఆ మర్చిపోలేని మ్యాచ్‌ల గురించి తెలుసుకుందాం.

**1. భారత్ సౌతాఫ్రికా 2010 (జైపూర్) 1 పరుగు తేడా**

2010 ఫిబ్రవరి 21న జైపూర్‌లో జరిగిన మ్యాచ్ అత్యంత థ్రిల్లింగ్ మ్యాచ్‌లలో ఒకటిగా నిలిచింది. భారత్ ముందుగా బ్యాటింగ్ చేసి 299 పరుగులు చేసింది. ఈ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో సౌతాఫ్రికా చివరి ఓవర్ వరకు పోరాడింది. కానీ భారత బౌలర్లు ఒత్తిడిని సమర్థవంతంగా ఎదుర్కొని కేవలం 1 పరుగు తేడాతో భారత్‌కు అద్భుత విజయాన్ని అందించారు.

**2. భారత్ సౌతాఫ్రికా 2011 (జోహన్నెస్‌బర్గ్) 1 పరుగు తేడా**

2011లో జోహన్నెస్‌బర్గ్‌లో జరిగిన మ్యాచ్‌లోనూ భారత్ అదే చరిత్రను పునరావృతం చేసింది. భారత్ కేవలం 191 పరుగుల సాదాసీదా లక్ష్యాన్నే నిర్దేశించినప్పటికీ, భారత బౌలర్లు మళ్లీ అద్భుతాలు చేశారు. సౌతాఫ్రికా విజయం అంచుకు చేరుకున్నా, చివరికి మరోసారి 1 పరుగు తేడాతో ఓడిపోయింది. తక్కువ స్కోర్ చేసిన మ్యాచ్‌లు కూడా ఎంత ఉత్కంఠభరితంగా ఉంటాయో ఈ మ్యాచ్ నిరూపించింది.

**3. భారత్ సౌతాఫ్రికా 1993 (కోల్‌కతా) 2 పరుగుల తేడా**

భారత క్రికెట్ చరిత్రలోని సువర్ణ అధ్యాయాలను గుర్తుచేసే మ్యాచ్ ఇది. 1993 నవంబర్ 24న కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ మైదానంలో భారత్ 196 పరుగుల లక్ష్యాన్ని ఇచ్చింది. సౌతాఫ్రికా గెలుపు వైపు దూసుకెళ్లినా, భారత బౌలర్లు చివరి ఓవర్లలో అద్భుతంగా పుంజుకుని కేవలం 2 పరుగుల స్వల్ప తేడాతో జట్టుకు విజయాన్ని అందించారు.

**4. సౌతాఫ్రికా భారత్ 2022 (కేప్ టౌన్) 4 పరుగుల తేడా**

2022 జనవరి 23న కేప్ టౌన్‌లో జరిగిన మ్యాచ్‌లో సౌతాఫ్రికా విజయం సాధించింది. సౌతాఫ్రికా ఇచ్చిన 288 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో భారత జట్టు దాదాపు గెలిచేసింది. కానీ, చివరి ఓవర్లలో ముఖ్యమైన వికెట్లు కోల్పోవడం వల్ల మ్యాచ్ చేజారిపోయింది. ఈ మ్యాచ్‌లో సౌతాఫ్రికా

**5. సౌతాఫ్రికా భారత్ 2015 (కాన్పూర్) %-% 5 పరుగుల తేడా**

2015లో కాన్పూర్‌లో రిగిన హై-స్కోరింగ్ మ్యాచ్‌లో సౌతాఫ్రికా నెగ్గింది. 304 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించడానికి భారత్ అద్భుతంగా ఆరంభించినా, కీలక సమయంలో కొన్ని వికెట్లు కోల్పోయింది. ఫలితంగా సౌతాఫ్రికా కేవలం 5 పరుగుల తేడాతో గెలిచి, భారత్‌ను నిరాశపరిచింది.

# బిగ్ అలర్ట్.. జనవరి నుంచి ఈ పాన్ కార్డులు చెల్లవు




ఆధార్ కార్డు, పాన్ కార్డు నేటి కాలంలో అత్యంత ముఖ్యమైన పత్రాలలో ఒకటి. అయితే పాన్ కార్డును ఆధార్ కార్డుతో లింక్ చేయడం చాలా అవసరం. మీరు ఇంకా లింక్ చేయకపోతే వెంటనే చేయండి. డిసెంబర్ 31 లోపు మీరు మీ ఆధార్-పాన్ కార్డును లింక్ చేయకపోతే జనవరి 1 నుండి పాన్ కార్డు నిష్క్రియంగా మారుతుందని ఆదాయపు పన్ను శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 139 ప్రకారం.. ఆధార్-పాన్ కార్డు లింక్ అందరికీ తప్పనిసరి. సమస్య ఏమిటి? మీకు ఆధార్ కార్డు, పాన్ కార్డు లింక్ లేకపోతే పాన్ కార్డు నిష్క్రియం అవుతుంది. దీనివల్ల ఆదాయపు పన్నులు దాఖలు చేయడం, పన్ను వాపసులు, బ్యాంకింగ్ లావాదేవీలు లేదా స్టాక్ మార్కెట్లో పెట్టుబడి పెట్టడంలో సమస్యలు తలెత్తవచ్చు. పాన్ కార్డు నిష్క్రియం చేయబడితే %ణఖా/ఎజూ% మరింత తగ్గించబడుతుంది. అదనంగా సీనియర్ సిటిజన్లకు అందుబాటులో ఉన్న వివిధ రాయితీలు. పొదుపు ఖాతాలు అందుబాటులో ఉండవు. బ్యాంకుల్లో కేవైసీ కారణంగా అకౌంట్ నిలిపివేయవచ్చు. ఈ ఏడాది ఏప్రిల్ 3న మార్గదర్శకాలను జారీ చేసింది. ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ ఐడీని ఉపయోగించి పాన్ కార్డులను పొందిన వారు డిసెంబర్ నాటికి ఆధార్-పాన్ కార్డ్ లింక్ చేయడం తప్పనిసరి. సేల్.. ఎన్నడు లేని ఆఫర్లు! ఆధార్-పాన్ లింక్ చేయడం ఎలా? మీరు ఇంటి నుండే మీ ఆధార్-పాన్ కార్డును లింక్ చేసుకోవచ్చు.

దీని కోసం మీరు ముందుగా ఆదాయపు పన్ను ఇ-ఫైలింగ్ పోర్టల్‌కి వెళ్లాలి. తరువాత లింక్ ఆధార్ ఆప్షన్ పై క్లిక్ చేయండి.

ఇప్పుడు పాన్, ఆధార్ నంబర్, పేరును నమోదు చేయండి.

తర్వాత ని నమోదు చేయండిమీరు సకాలంలో లింక్ చేయకపోతే మీకు రూ.1000 జరిమానా విధించబడుతుంది. ఇప్పుడు లింక్ అభ్యర్థనను సమర్పించండి. మూడు నుంచి ఐదు రోజుల్లో ఆధార్-పాన్ లింక్ అవుతుంది. పాన్ కార్డ్ ఇన్‌యాక్టివ్‌గా ఉంటే ఏమి చేయాలి?

మీ పాన్ కార్డ్ ఇప్పటికే డీయాక్టివేట్ అయి ఉంటే ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ముందుగా ఆదాయపు పన్ను పోర్టల్‌కి వెళ్లండి.

ఇప్పుడు మీరు ఇ-పే టాక్స్ ద్వారా రూ. 1,000 జరిమానా చెల్లించాలి.

తర్వాత పాన్-ఆధార్ లింకింగ్ ప్రక్రియను పూర్తి చేయండి.

మీ పాన్ కార్డ్ ఇప్పుడు 30 రోజుల్లో యాక్టివేట్ అవుతుంది.

# మొదటి సినిమాతోనే నాగార్జునతో పోటీ పడిన కామెడీ హీరో



సినిమా పరిశ్రమలో బాక్సాఫీస్ పోటీ కొత్తేమీ కాదు. ఒకే రోజు రెండు లేదా అంతకంటే ఎక్కువ సినిమాలు విడుదల కావడం సాధారణంగా జరుగుతూనే ఉంటుంది. అయితే, అగ్ర స్థానంలో ఉన్న ఒక కథానా యకుడి సినిమాతో పాటు, సినీ ప్రపంచానికి కొత్తగా పరిచయమవుతున్న ఒక యువ హీరో చిత్రం పోటీ పడటం మాత్రం అరుదైన విషయం. ఈ పోరు కేవలం వసూళ్ల గురించే కాదు, ఒకవైపు అగ్ర నటుడిపై అభిమానుల అపారమైన నమ్మకానికి, మరొకవైపు కొత్త నటుడి భవిష్యత్తును నిర్ణయించే తొలి పరీక్షకు నిదర్శనం.అగ్ర హీరో సినిమా భారీ అంచనాలతో వస్తే, కొత్త సినిమా కనీస అంచనాలు లేకుండానే సత్తా చాటడానికి ప్రయత్నిస్తుంది. ఇలాంటి క్లాష్‌లు ఎప్పుడూ ఊహించని ఫలితాలను, సరికొత్త బాక్సాఫీస్ చరిత్రను సృష్టిస్తూ సినిమా ప్రేమికులకు ఉత్కంఠను రేకెత్తిస్తాయి. 2002లో, అక్కినేని నాగార్జున వంటి అగ్ర కథానాయకుడి 'సంతోషం' చిత్రంతో, అల్లరి నరేష్ వంటి కొత్త నటుడి 'అల్లరి' సినిమా పోటీ పడింది. బాక్సాఫీస్ అంచనాలు, విశ్లేషణలకు భిన్నంగా, ఈ రెండు చిత్రాలు సాధించిన విజయాలు సినీ విశ్లేషకులను సైతం ఆశ్చర్యపరిచాయి.నాగార్జున అప్పటికే 'మన్మథుడు' వంటి భారీ విజయం తర్వాత వస్తున్నారు. 'సంతోషం' చిత్రం కుటుంబ ప్రేక్షకులను ఆకర్షించే విధంగా, ప్రేమ, కుటుంబ కథాంశంతో వచ్చింది. నాగార్జున ఇమేజ్, మంచి సంగీతం ఉండటంతో అంచనాలు చాలా భారీగా ఉన్నాయి. ఈ చిత్రం అంచనాలకు తగ్గట్టుగానే మంచి విజయాన్ని సాధించింది. అల్లరి నరేష్ సినీ పరిశ్రమకు పరిచయమైన తొలి సినిమా 'అల్లరి'. అప్పటికి ఆయనకు స్టార్ హోదా లేదు, పెద్దగా మార్కెట్ కూడా లేదు. దీంతో అంచనాలు దాదాపు శూన్యం. కొత్త దర్శకుడు, తక్కువ బడ్జెట్‌లో రూపొందించిన ఈ చిత్రానికి పెద్దగా ప్రచారం కూడా జరగలేదు.'అల్లరి' సినిమా హాస్యం, యువతను ఆకట్టుకునే కథాంశంతో ప్రేక్షకులను అలరించింది. నరేష్ నటనలోని కొత్తదనం, హాస్యాన్ని పండించిన తీరు యువతకు బాగా నచ్చింది. మొదటి రోజు వసూళ్లు తక్కువగా ఉన్నా, మౌత్ టాక్ ద్వారా ఈ సినిమా ఊహించని విజయాన్ని సాధించింది. బాక్సాఫీస్ వద్ద రెండు చిత్రాలూ లాభాలను తెచ్చిపెట్టాయి. నాగార్జున 'సంతోషం' తన మార్కెట్‌ను నిలబెట్టుకోగా, 'అల్లరి' చిత్రం అల్లరి నరేష్‌ను పరిశ్రమకు పరిచయం చేసి, ఆయనకు 'అల్లరి' అనే ఇంటి పేరును ఇచ్చింది.ఒకే రోజు అగ్ర హీరో, కొత్త హీరో చిత్రాలు విడుదలైనప్పటికీ, రెండూ విజయం సాధించడం అనేది ఆ సంవత్సరం ఒక అరుదైన సంఘటనగా నిలిచింది. ఈ సంఘటన తెలుగు సినిమా పరిశ్రమలో కథ బలం, కొత్త ప్రతిభ పట్ల ప్రేక్షకులకు ఎంతటి ఆదరణ ఉందో, బాక్సాఫీస్ అంచనాలు ఎప్పుడూ నిజం కాకపోవచ్చో నిరూపించింది.

# స్టార్ హీరోల సినిమాల్లో నటించింది




సినీ ఇండస్ట్రీలో అందం అభినయం కనిపించకుండా మాయమైన హీరోయిన్స్ చాలా మంది ఉన్నారు. సినిమాలకు దూరంగా ఉన్నా కూడా చాలా మంది హీరోయిన్ ఇప్పటికే ప్రేక్షకుల మనసుల్లో స్థానం సంపాదించుకున్నారు. అందం, నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నప్పటికీ ఛాన్స్ లు రాక ఇండస్ట్రీకి దూరం అయ్యారు. అలాంటి వారు చాలా మంది ఉన్నారు. వారిలో ఈ ముద్దుగుమ్మ ఒకరు. హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చిన ఈ ముద్దుగుమ్మ ఆతర్వాత అంతగా గుర్తింపు తెచ్చుకోలేకపోయింది. దాంతో అవకాశాలు తగ్గి క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా చిన్న చిన్న పాత్రలు చేసింది. అయినా కూడా ఆశించిన స్థాయిలో గుర్తింపు తెచ్చుకోలేకపోయింది. ఆతర్వాత కోలీవుడ్ లో అదృష్టాన్ని పరీక్షించుకుంది. తమిళ్ లో వరుసగా సినిమాలు చేసింది. కానీ లాభం లేకుండా పోయింది. అలాగే కన్నడ, మలయాళంలోనూ ట్రై చేసింది. అయినా సక్సెస్ అవ్వలేదు.ఓ దర్శకుడిని రహస్యంగా పెళ్లి చేసుకొని వార్తల్లోనూ నిలిచింది. ఇంతకూ ఈ ముద్దుగుమ్మ ఎవరో తెలుసా.? చాలా మంది ముద్దుగుమ్మలు ప్రస్తుతం ఇండస్ట్రీకి దూరంగా ఉంటున్నారు. వారిలో పూనమ్ బజ్వా ఒకరు. నవదీప్ హీరోగా నటించిన మొదటి సినిమాతో హీరోయిన్ గా పరిచయం అయ్యింది. ఆతర్వాత ప్రేమంటే ఇంతే అనే సినిమాలో నటించారు. ఆతర్వాత నాగార్జున హీరోగా నటించిన బాస్ సినిమాలో హీరోయిన్ ఫ్రెండ్ గా నటించింది. అలాగే అల్లు అర్జున్ నటించిన పరుగు సినిమాలో హీరోయిన్ సిస్టర్ గా నటించింది. ఆతర్వాత తమిళ్ లోనూ సినిమాలు చేసింది.అలాగే కన్నడ, మలయాళ భాషల్లోనూ సినిమాలు చేసింది. తెలుగులో చివరిగా బాలకృష్ణ నటించిన ఎన్.టి.ఆర్. కథానాయకుడు సినిమాలో కనిపించింది. ఈ సినిమాలో గారపాటి లోకేశ్వరి పాత్రలో నటించింది. ప్రస్తుతం ఈ చిన్నది అవకాశాలు లేక సోషల్ మీడియాతోనే ఎక్కువ సమయం గడుపుతుంది. తన గ్లామరస్ ఫోటోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. ఇదిలా ఉంటే 'ఓం త్రీడి' సినిమాను తెరకెక్కించిన సునీల్ రెడ్డితో పూనమ్ కి రహస్యంగా పెళ్లి జరిగిందని వార్తలు వచ్చాయి. దీని పై క్లారిటీ లేదు. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ అమ్మడి హాట్ ఫోటోలు, వీడియోలు తెగ వైరల్ అవుతున్నాయి. ఈ అందాల భామ ఫోటోల పై మీరూ ఓ లుక్కేయండి.

# బిగ్ బాస్‌లో ఊహించని ఎలిమినేషన్



బిగ్ బాస్ సీజన్ 9 చివరి దశకు వచ్చేసింది. ఎవరు టాప్ 5లో నిలుస్తారు. ఎవరు హౌస్ నుంచి ఎలిమినేట్ అయ్యి బయటకు వచ్చేస్తారు అనేది ఆసక్తికరంగా మారింది. ఇక ఇప్పటికే కళ్యాణ్ మొదటి ఫైనలిస్ట్ గా నిలిచాడు. బిగ్ బాస్ ఇచ్చిన టాస్క్ ల్లో అదరగొట్టి మొదటి ఫైనలిస్ట్ అయ్యాడు. అలాగే మిగిలిన వారు కూడా తమ శక్తి మేర ఆడి ప్రేక్షకులను మెప్పించారు. 13వ వారంలో ఎలిమినేషన్ లో ఊహించని కంటెస్టెంట్ హౌస్ నుంచి ఎలిమినేట్ అయ్యి బయటకు రానుందని తెలుస్తుంది. మొదటి నుంచి హౌస్ లో స్ట్రాంగ్ గా ఉన్న ఓ కంటెస్టెంట్ హౌస్ నుంచి ఎలిమినేట్ అయ్యి బయటకు రానుందని తెలుస్తుంది.ఆమె ఎవరో కాదు బిగ్ బాస్ హౌస్ లో మొదటి నుంచి తన ఆటతో ప్రేక్షకులను మెప్పించింది ఆమె ఎవరో కాదు రీతూ చౌదరి. ఇప్పుడు ఈ అమ్మడు హౌస్ నుంచి ఎలిమినేట్ అవ్వనుందని తెలుస్తుంది. ఈ వారం నామినేషన్స్ లో ఆరుగురు హౌస్ మేట్స్ ఉన్నారు. ఈ ఆరుగురిలో సంజన లేదా సుమన్ శెట్టి ఎలిమినేట్ అయ్యే ఛాన్స్ ఉందని అందరూ అనుకున్నారు. కానీ ఊహించని విధంగా రీతూ ఈవారం హౌస్ నుంచి ఎలిమినేట్ అయ్యి బయటకు రానుందని తెలుస్తుందిహౌస్ లో డీమన్ పవన్ తో రాసుకుపూసుకు తిరుగుతూ కావాల్సినంత కంటెంట్ ఇస్తుంది రీతూ చౌదరి. ఇక ఇప్పుడు ఆమె ఎలిమినేట్ అవ్వనుందని తెలుస్తుంది. నిజానికి ఓటింగ్ లో రీతూకి బాగానే ప్రేక్షకులు సపోర్ట్ చేశారు.. కానీ ఎక్కడో తేడా కొట్టి ఆమె ఎలిమినేట్ అవుతుందని తెలుస్తుంది. మొదటి నుంచి రీతూని బిగ్ బాస్ బాగానే సపోర్ట్ చేస్తూ వచ్చాడు. గేమ్ కంటే లవ్ ట్రాక్ ఎక్కువ నడుపుతున్నా కూడా ఆమెకు సపోర్ట్ చేశాడు బిగ్ బాస్. కానీ గత కొన్నిరోజుల నుంచి ఆమె గేమ్ కంటే గొడవలు ఎక్కువ పడుతుంది. చిన్నవాటికి కూడా ఏడవడం.. కాస్త ఓవర్ అనిపించింది.. దాంతో ఆమె హౌస్ నుంచి ఎలిమినేట్ అయ్యి బయటకు రానుందని తెలుస్తుంది.

# మరీ ఇంత మార్పా సినిమాల్లో క్యూట్ గర్ల్



పై ఫోటోలోని అమ్మాయి ఎవరో గుర్తుపట్టారా.? ఆమె ఓ క్రేజీ హీరోయిన్. తొలి సినిమాతోనే టాలీవుడ్ ఇండస్ట్రీని షేక్ చేసింది. ఓవర్‌నైట్ స్టార్‌గా మారిపోయింది. అదొక కల్ట్ క్లాసిక్. అందులో కళ్లతోనే ఎక్స్‌ప్రెషన్లు ఇవ్వడమే కాదు.. అందం, అమాయకత్వం కలబోసి కుర్రకారును మాయ చేసింది.పై ఫోటోలోని అమ్మాయి ఎవరో గుర్తుపట్టారా. ఆమె ఓ క్రేజీ హీరోయిన్. తొలి సినిమాతోనే టాలీవుడ్ ఇండస్ట్రీని షేక్ చేసింది. ఓవర్‌నైట్ స్టార్‌గా మారిపోయింది. అదొక కల్ట్ క్లాసిక్. అందులో కళ్లతోనే ఎక్స్‌ప్రెషన్లు ఇవ్వడమే కాదు.. అందం, అమాయకత్వం కలబోసి కుర్రకారును మాయ చేసింది.పై ఫోటోలోని అమ్మాయి ఎవరో గుర్తుపట్టారా.? ఆమె ఓ క్రేజీ హీరోయిన్. తొలి సినిమాతోనే టాలీవుడ్ ఇండస్ట్రీని షేక్ చేసింది. ఓవర్‌నైట్ స్టార్‌గా మారిపోయింది. అదొక కల్ట్ క్లాసిక్. అందులో కళ్లతోనే ఎక్స్‌ప్రెషన్లు ఇవ్వడమే కాదు.. అందం, అమాయకత్వం కలబోసి కుర్రకారును మాయ చేసింది.ఆమె మరెవరో కాదు అర్జున్ రెడ్డి బ్యూటీ షాలిని పాండే. విజయ్ దేవరకొండ, డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో వచ్చిన చిత్రం అర్జున్ రెడ్డి. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ అని చెప్పొచ్చు. హీరోగా విజయ్ దేవరకొండతో పాటు షాలిని పాండేకి మంచి క్రేజ్ తెచ్చిపెట్టింది. అయితే ఆమె ఆ తర్వాత అదే క్రేజ్ కొనసాగించలేకపోయింది.ఆమె మరెవరో కాదు అర్జున్ రెడ్డి బ్యూటీ షాలిని పాండే. విజయ్ దేవరకొండ, డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో వచ్చిన చిత్రం అర్జున్ రెడ్డి. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ అని చెప్పొచ్చు. హీరోగా విజయ్ దేవరకొండతో పాటు షాలిని పాండేకి మంచి క్రేజ్ తెచ్చిపెట్టింది. అయితే ఆమె ఆ తర్వాత అదే క్రేజ్ కొనసాగించలేకపోయింది.అర్జున్ రెడ్డి సినిమా తర్వాత కీర్తి సురేష్ ప్రధానపాత్రలో తెరకెక్కిన మహానటి చిత్రంలో కీలకపాత్ర పోషించింది షాలిని పాండే. ఆ తర్వాత 118, 100 పర్సెంట్ కాదల్, నిశబ్దం, జయేష్‌భాయ్ జోర్దార్ లాంటి చిత్రాల్లో నటించింది. కానీ ఈ బ్యూటీకి మాత్రం ఆశించినంతగా క్రేజ్ రాలేదు.అర్జున్ రెడ్డి సినిమా తర్వాత కీర్తి సురేష్ ప్రధానపాత్రలో తెరకెక్కిన మహానటి చిత్రంలో కీలకపాత్ర పోషించింది షాలిని పాండే. ఆ తర్వాత 118, 100 పర్సెంట్ కాదల్, నిశబ్దం, జయేష్‌భాయ్ జోర్దార్ లాంటి చిత్రాల్లో నటించింది. కానీ ఈ బ్యూటీకి మాత్రం ఆశించినంతగా క్రేజ్ రాలేదు.ఇటీవల అమీర్ ఖాన్ తనయుడితో మహారాజ్ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చి.. మంచి హిట్ సాధించింది. నెట్‌ఫ్లిక్స్‌లో ఈ సినిమా అద్భుత రెస్పాన్స్ సాధించింది. ఇక ఈ చిత్రంలో షాలినీ పాండే నటనకు గానూ మంచి మార్కులు పడ్డాయి.ఇటీవల అమీర్ ఖాన్ తనయుడితో మహారాజ్ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చి.. మంచి హిట్ సాధించింది. నెట్‌ఫ్లిక్స్‌లో ఈ సినిమా అద్భుత రెస్పాన్స్ సాధించింది. ఇక ఈ చిత్రంలో షాలినీ పాండే నటనకు గానూ మంచి మార్కులు పడ్డాయి.తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన ఇన్‌స్టాగ్రామ్ ఫోటోస్ సోషల్ మీడియాలో తెగ వైరలవుతున్నాయి. గ్లామరస్‌గా, బికినీలో పోజులిచ్చిన ఈ బ్యూటీ.. కుర్రకారుకు నిద్రలేకుండా చేస్తోంది. మరి మీరు ఓ లుక్కేయండి.తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన ఇన్‌స్టాగ్రామ్ ఫోటోస్ సోషల్ మీడియాలో తెగ వైరలవుతున్నాయి. గ్లామరస్‌గా, బికినీలో పోజులిచ్చిన ఈ బ్యూటీ.. కుర్రకారుకు నిద్రలేకుండా చేస్తోంది. మరి మీరు ఓ లుక్కేయండి.

# బొమ్మ దద్దరిల్లిపోవాల్సిందే అయ్యగారి కోసం రంగంలోకి పాన్ ఇండియా డైరెక్టర్



అక్కినేని కుర్ర హీరో, అచ్చం హాలీవుడ్ హీరోల ఉండే హ్యాండ్సమ్ హీరో.. అయినా కూడా అఖిల్‌కు ఇప్పటి వరకు ఒక్క సాలిడ్ హిట్ పడలేదు. చేసిన సినిమాలన్నీ వరుస డిజాస్టర్స్ గా నిలిచాయి. వాటిలో మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ పర్లేదు అనిపించినా మిగతా సినిమాలన్నీ బాక్సాఫీస్ వద్ద పరాజాయాన్ని మూటగట్టుకున్నాయి. ఇక ఎన్నో అంచనాల నడుమ వచ్చిన ఏజెంట్ కూడా దారుణంగా డిజాస్టర్ కావడం అఖిల్ అభిమానులను నిరాశకు గురి చేసింది. మొదటి సినిమా మొదలుకొని ఒక్కటంటే ఒక్క సినిమా కూడా బాక్సాఫీస్ దగ్గర సూపర్ హిట్ అందుకోలేదు. అఖిల్ తో చేసిన దర్శకులు కూడా ఆషామాషీ వ్యక్తులు కాదు. టాలీవుడ్ లో పేరున్న దర్శకులతో అఖిల్ సినిమాలు చేశాడు. కానీ హిట్ మాత్రం మనోడికి అందని ద్రాక్షలా మారింది.చివరిగా స్టైలిష్ డైరెక్టర్ సురేందర్ రెడ్డి డైరెక్షన్ లో భారీ అంచనాల మధ్య విడుదలైన ఏజెంట్ సినిమా దారుణంగా డిజాస్టర్ అయ్యింది. దీంతో అఖిల్ తర్వాతి ప్రాజెక్ట్ ఏంటన్న ఆసక్తి అందరిలోనూ నెలకొంది. ఈసారైనా అఖిల్ హిట్ కొడతాడా.? అన్న క్యూరియాసిటీ పెరిగింది. అందుకే కాస్త గ్యాప్ తీసుకున్నా పర్లేదు కానీ సాలిడ్ హిట్‌తో ఇండస్ట్రీని షేక్ చేయాలని అఖిల్ డిసైడ్ అయినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే ఇప్పుడు ఓ సినిమా లైనప్ చేశాడని తెలుస్తుంది. లెనిన్ అనే సినిమాను పట్టాలెక్కించాడు.రురల్ బ్యాక్డ్రాప్ లవ్ స్టోరీతో ఈ సినిమా తెరకెక్కించనున్నారు. కానీ ఈ సినిమాకు హీరోయిన్ కష్టాలు మొదలయ్యాయి. మొదటగా శ్రీలీలను హీరోయిన్ గా ఫిక్స్ చేశారు. పోస్టర్ కూడా రిలీజ్ చేశారు. కానీ ఆతర్వాత ఆమె సినిమా నుంచి తప్పుకుంది. ఇప్పుడు మరో భామ నటిస్తుందని తెలుస్తుంది. ఇదిలా ఉంటే ఇప్పుడు మరో స్టార్ డైరెక్టర్ తో అఖిల్ సినిమా ఉంటుందని తెలుస్తుంది. ఆ దర్శకుడు ఎవరో కాదు పాన్ ఇండియా డైరెక్టర్ ప్రశాంత్ నీల్. కేజీఎఫ్ సినిమాతో పాపులర్ అయిన ప్రశాంత్ నీల్ సలార్ సినిమాతో మరో హిట్ అందుకున్నాడు. ప్రస్తుతం ఎన్టీఆర్ తో సినిమా చేస్తున్నాడు. ఇదిలా ఉంటే అఖిల్ తో సినిమా చేయడానికి ప్రశాంత్ నీల్ రెడీగా ఉన్నాడని

# సుడిగాలి సుధీర్ ఫాలో అవుతున్న ఒకే ఒక్క హీరో



సుడిగాలి సుధీర్.. జబర్దస్త్ ద్వారా కమెడియన్ గా ప్రేక్షకులను మనస్సులో స్థానం సంపాదించుకున్నాడు. జబర్దస్త్ కంటే ముందు మ్యాజిక్ షోస్ ద్వారా పాపులర్ అయిన సుధీర్ ఆతర్వాత జబర్దస్త్ లోకి అడుగుపెట్టాడు. ఆతర్వాత మెల్లగా టీమ్ లీడర్ అయ్యింది తన కామెడీతో ప్రేక్షకులను ఆకట్టుకున్నాడు. అలాగే సినిమాల్లోనూ ఛాన్స్ లు అందుకున్నాడు. పలు సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు చేసిన సుధీర్ ఆతర్వాత హీరోగా మారాడు. సుదీర్ హీరోగా వేర్ ఈజ్ విద్యా బాలన్ , నేనోరకం, సాఫ్ట్‌వేర్ సుధీర్, 3 మంకీస్, జ, కోతల రాయుడు, వాంటెడ్ పండుగాడ్, కాలింగ్ సహస్త్ర వంటి సినిమాల్లో నటించాడు. ఇక ఇప్పుడు గోట్ అనే సినిమాతో పేక్షకుల ముందుకు రానున్నాడు. చిత్రాన్ని జైశ్నవ్ ప్రొడక్షన్, మాహాతేజ క్రియేషన్స్‌లో మొగుళ్ళ చంద్రశేఖర్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ ఆకట్టుకున్నాయి. చాలా రోజులుగా సైలెంట్ గా షూటింగ్ జరుపుకుంటున్న ఈ మూవీ త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ మధ్య ఓ వివాదంలోనూ ఇరుక్కున్నాడు సుధీర్. ఇదంతా పక్కన పెడితే సోషల్ మీడియాలో సుధీర్ కు మంచి క్రేజ్ ఉంది. స్టార్ హీరోలకు సామానంగా సుధీర్ కు ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది.ఇక సుధీర్ కూడా సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటాడు. తన సినిమాలతో పాటు వ్యక్తిగత విషయాలను కూడా పంచుకుంటూ ఉంటాడు. ఇదిలా ఉంటే ఇన్ స్టా గ్రామ్ లో సుధీర్ ను చాలా మంది ఫాలో అవుతున్నారు. 1.4 మిలియన్ ఫాలోవర్స్ ఉన్నారు. అయితే సుదీర్ మాత్రం ఒకే ఒక్కరిని ఫాలో అవుతున్నాడు. అది ఎవరినో తెలుసా.. సుధీర్ ఇన్ స్టాలో మెగాస్టార్ చిరంజీవిని ఒక్కరిని మాత్రమే ఫాలో అవుతున్నాడు. సుధీర్ కు చిరంజీవి అంటే ఎంత ఇష్టమో ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613